నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
సోమవారం | 23 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

వాసవి వనిత క్లబ్‌కు 17 అవార్డులు

నవ తెలంగాణ-సిద్దిపేట



స్థానిక వైశ్య భవన్ లో జరిగిన మంకాల వారి ప్రాంతీయ సదస్సులో సిద్దిపేట వాసవి క్లబ్ వనిత వారికి 17 అవార్డులు వచ్చినట్లు అధ్యక్షురాలు వాణి తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ ఉత్తమ ప్రెసిడెంట్ అవార్డు, ఉత్తమ బ్యానర్ ప్రజెంటేషన్ అవార్డుతో పాటు తాము చేసిన కార్యక్రమాలకు గాను 17 అవార్డులు రీజియన్ - 3 అధ్యక్షుడు మాంకాల శ్రీనివాస్ అన్నపూర్ణ దంపతుల చేతుల మీదుగా అందుకోన్నట్లు తెలిపారు. తాము చేసిన కార్యక్రమాలను గుర్తించి ఇన్ని అవార్డులు తీసుకోవడం సంతోషాన్ని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొందూరి మాధవి, పిఆర్ఓ సోమ మంజుల, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కామ్రేడ్ వజీర్ బెగ్ మృతి పట్ల సీపీఐ(ఎం) సంతాపం

నవతెలంగాణ-సంగారెడ్డి



సీపీఐ సీనియర్ నాయకుడు వజీర్ బెగ్ అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా ఆయన మృతికి సీపీఐ(ఎం) జిల్లా నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. సంగారెడ్డి మార్క్సనగర్‌లోని వారి ఇంటివద్ద వజీర్ బెగ్ పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.జయ రాజు మాట్లాడుతూ.. వజీర్ బేగ్ మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అశోక్, జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్.. సిపిఐ జిల్లా కార్యదర్శి జలలోద్దిన్ ,సిపిఐ నాయకులు మైబూబ్, రైహిమాన్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

చేపల మృత్యువాతపై విచారణ చేపట్టాలి

జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్
మృత్యువాత పడిన చేపల చెరువును పరిశీలించిన ముదిరాజ్ నాయకులు
దుండగులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలి





నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని స్థానిక మత్స్యకార రైతు చెరువులో మృత్యువాత పడిన చేపల ఘటనపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి దుండగులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ముదిరాజ్ హక్కుల సాధన సమితి అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో రైతు అక్కరవేణీ పోచయ్య సాగు చేస్తున్న చేరువులో మృత్యువాత పడిన చేపలను జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ సంఘ నాయకులతో కలిసి పరిశీలించారు. ముదిరాజ్ సంపదలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని.. ముదిరాజ్ కులస్తులు స్వయంకృషితో చేపల సంపద సృష్టించుకుని ఆర్థికంగా ఎదిగే ప్రయత్నంలో దుండగులు మానసికంగా దెబ్బ తిస్తున్నారని శ్రీనివాస్ అవేదన వ్యక్తం చేశారు. చేపల మృత్యువాతకు యత్నించిన దుండగులపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని లేనిపక్షంలో అందోళనలు చేపడుతామని శ్రీనివాస్ హెచ్చరించారు. మండల ఇంచార్జీ,చీలాపూర్ మాజీ సర్పంచ్ రావుల మొండయ్య ముదిరాజ్, మాజీ సర్పంచ్ అన్నాడి సత్యనారాయణ రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు హజరయ్యారు.

వెంచర్ ముప్పు..?







- గాడి తప్పిన డ్రైనేజ్ వ్యవస్థ
- దోమలకు నిలయంగా మారిన వైనం
- పట్టించుకోని ప్రత్యేకాధికారులు.

వ్యాపారులు కొత్త కొత్త ఒరవడులను సృష్టిస్తూ మానవ మనుగడకు తీరని నష్టాన్ని సృష్టిస్తున్నారు. దీంతో ప్రభుత్వాలకు, ప్రభుత్వ అధికారులు ఏమి చేయలేని దౌర్భాగ్య స్థితిలోకి వెళ్తున్నారు. కొందరు ప్రజాప్రతినిధులు, అధికారులు మామూళ్ల మత్తులో వ్యవహరించిన తీరు నేడు ప్రజలకు శాపంగా మారింది. వెంచర్ల పేరునా వ్యాపారం సాగించదానికి కొందరు వేసిన ఎత్తుగడలు మండల కేంద్రంలోని డ్రైనేజీ వ్యవస్థ గాడి తప్పే పరిస్థితి ఏర్పడింది. డ్రైనేజీ వ్యవస్థను గాడిలో పెట్టడానికి అధికారులు తలలు పట్టుకునే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా..ఎప్పటికైనా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అధిక వర్షాలకు ప్రధాన రోడ్డు, బస్టాండ్ అవరణం చెరువును తలపించే రోజు దగ్గరలోనే ఉంది. మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన వెంచర్ల వల్ల ముప్పు తప్పదని..ఇప్పటికైన అధికారులు నిబద్ధతతో వ్యవహరించి నిబంధనలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన వెంచర్లపై చట్టపరమైన చర్యలకు ఊతం పోయాల్సిన అవసరముందని మండల కేంద్రంలోని ప్రజలు వాపోతున్నారు. వెంచర్‌పై అధికారులు చట్టపరమైన చర్యలకు ఊతం పోస్తారా? లేక యథావిధిగా చట్టపరమైన చర్యల పేరునా మామూళ్లతోనే సర్దుకుపోతారా? వేచి చూడాల్సిందే....

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని ప్రజలు దోమల బెడదతో బెంబెలేత్తి పోతున్నారు. పగలు, సాయంత్రం, రాత్రంటూ సమయమేమి లేకుండా మండలంలోని ప్రజలు దోమ కాటుకు బలవుతూనే ఉన్నారు. ప్రజారోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబర్చి పారిశుధ్య నిర్వహణ కోసం చెత్త సేకరణ, డ్రై డే ఫ్రైడే వంటి కార్యక్రమాలతో గొప్ప సంకల్పాన్ని అమలు చేస్తున్న వాటిని అధికారులు తుతూ మంత్రంగా వ్యవహరిస్తూ పట్టించుకోకుండా నీరుగార్చేలా విధులు నిర్వర్తిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే దోమలు విస్తృతంగా వ్యాప్తి చెందుతూ ప్రజారోగ్యంపై ప్రభావం చూచూపుతున్నాయని ప్రత్యేకాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి మెరుగైన చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ..

మండల కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాలలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. కాల్వల్లో మురికి నీరు నిలవడం, పారిశుధ్య పనులు అస్తవ్యస్తంగా మారడం వల్ల దుర్వాసన వెదజల్లుతూ దోమలకు నిలయంగా మారి ఇళ్లల్లోకి వస్తున్నాయని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. మండల కేంద్రంలో మురుగు నీరు కాల్వ వ్యవస్థ అధ్వానంగా మారి ప్రధాన రోడ్డుపై పారుతుండడంతో అవస్థలు పడుతున్నామని రోడ్డు ప్రక్కన ఇళ్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో వాహనదారులు, కాలినడకన వెళ్లేవారికి ఇబ్బందులు తప్పడం లేదు. మురికి నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యాలకు గురవుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమలు కుట్టడం వల్ల మలేరియా, డెంగ్యూ టైఫాయిడ్ వంటి విష జ్వరాలు ప్రభలుతున్నాయని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మండల, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోకపోవడం వల్లే పారిశుధ్యం పడకేసిందని ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా, మండలాధికారులు స్పందించి అస్తవ్యస్తంగా మారిన మురుగు నీరు కాలువల్లో దోమల మందు పిచికారీ చేయించాలని దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులు పట్టించుకోవడం లేదు



-బొమ్మిడి సాయి క్రిష్ణ, బెజ్జంకి గ్రామస్తుడు.

మా ఇంటి అవరణం వద్ద మురికి కాల్వ మట్టితో నిండిపోయి ఎండ్లు గడుస్తున్నాయి. మురికి కాల్వను శుభ్రపర్చాలని పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదు. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. దుర్వాసన వెదజల్లుతోంది. అధికారులు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మురికి కాల్వలను శుభ్రపర్చాలని విజ్ఞప్తి.

బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని బీసీసీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి అన్నారు. ఆదివారం గజ్వేల్ మండలం దాచారం గ్రామ బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కోసం సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. పదేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అన్యాయాన్ని మిగిల్చిందన్నారు. వారి పాలన నచ్చక సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో పట్టం కట్టారన్నారు. రాబోయే రోజుల్లో 100 శాతం అభివృద్ధి సాధించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిపేందుకే సీఎం రేవంత్ రెడ్డి శ్రమిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా బి ఆర్ ఎస్ పార్టీ దాచారం గ్రామ శాఖ అధ్యక్షులు బండి పర్వతాలు యాదవ్ పార్టీలో చేయడం సంతోషకరమన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నాయకులు సమీర్, నక్క రాములు గౌడ్,అజ్గర్, తుమ్మ కుమారస్వామి,తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు కూరెళ్ళ గ్రామశాఖ ఎన్నిక

నవతెలంగాణ-కోహెడ



మండలంలోని కూరెళ్ళ గ్రామంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు, జిల్లా ఉపాధ్యాక్షుడు తలారి నర్సయ్య, ఆరె కిషోర్ ఆధ్వర్యంలో గ్రామశాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పంగ మల్లిఖార్జున్, ప్రధాన కార్యదర్శిగా పంగ రాజు, కోశాధికారిగా బందెల మల్లేశం, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులుగా గద్దల రమేష్, పంగ రాజ్‌కుమార్, చింతల హరికృష్ణలను నియమించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ అన్ని గ్రామాలలో కమిటీ వేసి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంలో పనిచేస్తామన్నారు. ఎస్సీ కులాల జాబితాలో అన్ని వర్గాలు కలిసి ఉండి తమ హక్కులు సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గద్దల వెంకటయ్య, ఉపాధ్యాక్షుడు మాశం కనకయ్య, బందెల రమేష్, సంయుక్త కార్యదర్శి దొంతి కిషన్, కోశాధికారి బందెల మల్లేశం, ప్రచార కార్యదర్శులు పంగ అజయ్, పంగ శేఖర్, అంజయ్య, రాజయ్య, చింతల హరికృష్ణ, కనకయ్య, స్వామి, రాజు, అశోక్, సురేష్, నరేష్, తిరుపతి, పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-కోహెడ



మండల కేంద్రంలో ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన కుటుంబ సభ్యులను ఆదివారం ఫ్యాక్స్ చైర్మన్ పెర్యాల దెవేందర్‌రావు పరామర్శించారు. బీఆర్ఎస్ గ్రామశాఖ ఉపాధ్యాక్షుడు తలారి నర్సయ్య తండ్రి పెద్ద పోషయ్య మృతి చెందడంతో పాటు గ్రామానికి చెందిన జనగాం పోషవ్వ, బండారి ప్రభాకర్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కలిసి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ సీఈవో ముంజ మల్లిఖార్జున్, మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు, మాజీ సర్పంచ్ మంద రాజయ్య, ఆరె జగదీష్, వేల్పుల జాన్, బస్వరాజు రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

ఘనంగా వినాయకుడి నిమజ్జనం



నవతెలంగాణ -దుబ్బాక రూరల్

దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో శివపుత్ర యూత్ ఆధ్వర్యంలో హనుమాన్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడిని ఆదివారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ గత నాలుగేళ్ళుగా వినాయక నవరాత్రులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి యేటా వినాయకుడిని ఏర్పాటు చేసి భక్తి శ్రద్ధలతో 11 రోజులు పూజలు చేశామన్నారు. చివరి రోజు గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసి మండపం వద్ద డీజే పాటలకు నృత్యాలు, డ్యాన్సలు చేసి, గ్రామంలో శోభయాత్ర నిర్వహించి ఊరి చెరువులో నిమజ్జనం చేశామని తెలిపారు. నిష్ఠతో స్వామి వారికీ పూజలు చేస్తే సకల శుభాలు జరుగుతాయని పేర్కొన్నారు. నిమజ్జన వేడుకల్లో శివపుత్ర యూత్ సభ్యులు, కాలనీ వాసులు ఉన్నారు.

వికలాంగుల పెన్షన్ రూ.6000కు పెంచాలి

- వికలాంగుల చట్టాల అమలులో ప్రభుత్వాలు విఫలం
- ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.అడివయ్య

నవతెలంగాణ-సంగారెడ్డి



వికలాంగుల పెన్షన్‌ను రూ.6000కు వెంటనే పెంచాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.అడివయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికలాం గుల హక్కుల జాతీయ వేదిక సంగారెడ్డి జిల్లా విస్తృత సమావేశాన్ని పట్టణంలోని కేవల్ కిషన్ భవన్లో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు యం.బస్వారాజు పాటిల్ అధ్యక్షతన ఆదివానం నిర్వహించారు. ముందుగా సీపీఐ(ఎం)జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సమావేశంలో ఎన్‌పీఆ ర్‌డీ రాష్ట్ర కార్యదర్శి యం. అడివయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ.మాణిక్ మాట్లాడుతూ.. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 2.21శాతం మంది వికలాంగులు ఉన్నారన్నారు. సామాజిక ఘనంకాల విభాగం విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం 19 శాతం మంది చూపు, వినికిడి లోపం కలిగి ఉన్నారని, 8శాతం మంది బహుళ వైకాల్యం కలిగి ఉన్నారన్నారు. రాష్ట్రంలో 43.02 లక్షల మంది వికలాం గులు ఉంటే పెన్షన్స్ కేవలం 5.75లక్షల మందికే వస్తునా న్నయన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను ప్రకటించి, ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. శరీరక వికలాంగుల రోస్టర్ 10లోపు తగ్గిస్తూ స్టేట్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ సవరించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్యంతో ప్రత్యేక పథకాన్ని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమలు పర్య వేక్షణ కోసం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో కో ఆర్డినేషన్ కమిటీలను ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. 2009 విద్య హక్కు చట్టం, 2016 ఆర్పిడబ్ల్యుడి చట్టం మానసిక వైకాల్యం కలిగిన వారికి పాఠశాలల్లో అడ్మిషన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఆసరా పెన్షన్స్ ప్రతి నెల పంపిణి చేయకపోవడం వలన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారన్నారు.

ఈనెల 28న జిల్లా మహాసభలు..

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంగారెడ్డి జిల్లా 3వ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో ఈనెల 28న నిర్వహిస్తున్నటు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు యం. బస్వారాజు పాటిల్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు జయలక్ష్మి తెలిపారు. జిల్లాలో వికలాంగులు ఎదురుకుంటున్న సమస్య లను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు.ఈ మహాసభలకు జిల్లా వ్యాప్తంగా ప్రతినిధులు హాజరు అవుతున్నారన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జయలక్ష్మి, కొణింటి నర్సిములు, జిల్లా సహాయ కార్యదర్శులు రాంచందర్, అశ్వక్, ప్రకాష్ రావు,జిల్లా నాయకులు రాజకుమార్, శివరాజ్, మాచెందర్, శ్రీనివాస్ చారి, శంకర్ నాయక్, షాదుల్ల, కృష్ణ, కృపవరం, మహేశ్వరీ, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధికి కోటి విరాళం

నవతెలంగాణ-పటాన్‌చెరు



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అధ్యక్షుడు, విశాఖపట్నం పార్లమెంటు (లోక్ సభ) సభ్యుడు శ్రీభరత్ మతుకుమిల్లి తెలంగాణ వరద సహాయక చర్యలకు మద్దతుగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)కి ఆదివారం కోటి రూపాయల చెక్కును అందజేశారు. గీతం ఉద్యోగుల ఒకరోజు వేతనాన్ని.. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్ ఆయన నివాసంలో కలిసి ఈ చెక్కును స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీభరత్ పాటు పూర్వ ఐఏఎస్ అధికారి-గీతం ముఖ్య పరిపాల నాధికారి (సీఏవో) బీ.ఆర్, మీనా, గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ డీన్ సయ్యద్ అక్బరు ద్దీన్, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ తదితరులున్నారు.

కొద్ది రోజుల క్రితం, ఆంధ్రప్రదేశ్ లోని వరద బాధితుల సహాయక చర్యలకు మద్దతుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును స్వయంగా కలిసి కోటి రూపా యల చెక్కును విరాళంగా అందజేసిన విషయం విదితమే. సామా జిక బాధ్యత, మానవతాసాయం పట్ల తను అంకిత భావాన్ని ప్రతిబింబిస్తూ, క్లిష్టమైన సమయాలలో సహాయ చర్యలకు మద్దతు ఇవ్వడానికి గీతం యొక్క నిబద్ధతను ఈ ఉదార విరాళాలు చాటిచెబుతున్నాయనడంలో అతిశయోక్తి లేదు.

ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

- 27నచలో హైద్రాబాద్‌ను జయప్రదం చేయాలి

ఎస్ఎఫ్ఐ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్‌మూర్తి

నవ తెలంగాణ-కొమురవెల్లి

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండల కేంద్రంలో గత రెండు రోజులుగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర విద్యార్థినిలకు విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులు జరుగుతున్న సందర్భంగా ఆర్ఎల్ మూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్యంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని, ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని తీర్మానించారు. దేశ వ్యాప్తంగా పేదలకు దూరం చేసే నేషనల్ న్యూ ఎడ్యుకేషన్ పాలసీని కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెడ్ కార్పెట్ వేసి స్వాగతిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు దాదాపు 9 నెలలుగా డైట్ బిల్లులు రాలేవన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లలో మౌలిక సదుపాయాలు లేక రాష్ట వ్యాప్తంగా విద్యార్థులు రోడ్ల మీదకి వస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా అనేక చోట్ల మహిళలపై అకృత్యాలు పెరుగుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట గర్ల్స్ కన్వీనర్ పూజా, సహాయ కార్యదర్శి మమత, కిరణ్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్, నాయకులు తాడూరి భరత్ కుమార్ , సంతోష్, ప్రవీణ్, అభి, షారుక్, మధు నవనీత అంజలి తదితరులు పాల్గొన్నారు.



29న మంజీరా రచయితల సంఘం 38వ వార్షికోత్సవం



నవ తెలంగాణ-సిద్దిపేట

మంజీరా రచయితల సంఘం 38 వ వార్షికోత్సవం ఈ నెల 29న సిద్దిపేటలో జరుగుతుందని మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు కె. రంగాచారి, ప్రధాన కార్యదర్శి సిద్దెంకి యాదగిరి తెలిపారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మరసం వార్షికోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట విపంచి ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం అవుతుందని తెలిపారు. ప్రారంభ సభలో ముఖ్యఅతిధిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పాల్గొంటారని తెలిపారు. ప్రారంభోపన్యాసకులుగా ప్రముఖ సాహితీ వేత్త, ఆంధ్రజ్యోతి దినపత్రిక సంపాదకులు కె. శ్రీనివాస్, విశిష్ట అతిథిగా ప్రఖ్యాత కవి, కబీర్ సమ్మాన్ పురస్కార గ్రహీత కె. శివారెడ్డి, ఆత్మీయ అతిథులుగా మాజీ శాసన సభ్యులు రసమయి బాలకిషన్, మాజీ ఉద్యోగ సంఘాల నేత దేవి ప్రసాద్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ నేత కె. విరాహత్ అలీ, జి.తిరుపతి రెడ్డి, జి. పాపయ్య, గ్యాదరి పరమేశ్వర్‌లు హాజరవుతారని తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా రెండవ సభ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు. రెండవ సభ సాహితీ వేత్తలు దాశరథి, ఆరుద్ర, బిరుదురాజు రామరాజుల శతజయంతి సందర్భంలో జరుగుతుందని తెలిపారు. ఈ సభలో "ఆరుద్ర సాహితీ స్ఫూర్తి "అనే అంశంపై ప్రఖ్యాత కవి, తెలంగాణ సాహిత్య అకాడమి తొలి అధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డి, "బిరుదురాజు రామరాజు పరిశోధనలు సాహిత్యం" అనే అంశంపై ప్రొఫెసర్ కాశీం, "దాశరథి కవితా చైతన్యం "అనే అంశం పై ప్రముఖ కవి గాయకుడు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌లు ప్రసంగిస్తారని తెలిపారు. అనంతరం మరసం కవులతో కవి సమ్మేళనం ఉంటుందని తెలిపారు. ఈ సభల్లో మరసం కవుల కవితా సంకలనం "జోట పాటలు, సిద్దెంకి యాదగిరి కథా సంకలనం "మూడు గుడిసేల పల్లె", పిట్టల మధు కవితా సంకలనం "మధు గాయాలు " కవితా సంకలనం ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు. సభలో షేక్ బాబా, అక్కారం సత్తయ్య, జహంగీర్ కళాబృందాలచే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుందని తెలిపారు. సాహితీ ప్రియులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మరసం ప్రతినిధులు జి. తిరుపతి రెడ్డి, పప్పుల రాజి రెడ్డి, తైదల అంజయ్య తోట అశోక్, అలాజ్ పూర్ కిషన్, మచ్చ రాజశేఖర్ రెడ్డి, వెంకట సత్యకుమార్, సుదగోని మధు, నాంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నను దర్శించుకున్న మాజీ మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్నను మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, పర్యవేక్షకులు రాములు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

త్రాగు నీరందించరూ..

అధికారులకు పలువురి గ్రామస్తుల విజ్ఞప్తి
జ్వరాల బారిన పడి ఇబ్బందులు పడతున్నామని అవేదన

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలకు త్రాగు నీరందించడంలో అలసత్వం వహిస్తున్నారని..త్రాగు అందించాలని ఆదివారం స్థానికులు విజ్ఞప్తి చేశారు. జ్వరాల భారిన పడి త్రాగునీరుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పంచాయతీ అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి త్రాగు నీరందించేలా సత్వర పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
సోమవారం | 23 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

షబ్బీర్ అలీని కలిసిన బొల్లారం కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీని బొల్లారం మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుల్లగూర్ల జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేని విధంగా అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బషీర్, ఒకటో వార్డ్ కౌన్సిలర్ చంద్రయ్య, రెండో వార్డు కౌన్సిలర్ గోపాలమ్మ, రవీందర్ రెడ్డి, చంద్రా రెడ్డి,రాజు నాయక్, సాయి వర్మ తదితరులు పాల్గొన్నారు.

బోర్ నుంచి ఉబికివస్తున్న నీరు



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నాగల్గిద్ద మండల పరిధిలో గల దామరిగిద్దాగ్రామ శివారులోని శివకుమార్ పటేల్ అనే వ్యక్తి పొలంలో ఉన్న బోరు నుంచి నీరు ఉబికి వస్తున్నది. స్విచ్ వేయకుండానే బోర్ నుంచి నీరు వస్తుండడంతో రైతు ఆశ్చర్యపోయాడు. వెంటనే వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టగా.. స్థానికంగా వైరల్ అయింది. కాగా బోరు నుంచి గంగమ్మ పైకి వస్తున్నదని.. రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈసారి పంటలకు నీటి కొదువ ఉండదని ఆశాభావం వ్యక్తం చేశారు.

మరమ్మతుకు నోచుకోని రోడ్లు



- వర్షాకాలం ముగిస్తున్నా పట్టించుకోని అధికారులు
- తరచూ ప్రమాదాలు.. భయపడుతున్న ప్రజలు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి మరీ అధ్వానంగా తయారైంది. రోడ్లపై పెద్దపెద్ద గుంతలు పడి.. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దాంతో స్థానిక ప్రజలతో పాటు.. ప్రయాణీకులు ఈ రోడ్లపై రాకపోకలు సాగించాలంటే జంకుతున్నారు. కాగా గత 15 రోజులుగా అడపాదడపా వర్షాలు కురుస్తుండడంతో.. నియోజక వర్గంలోని కోహిర్, ఝరాసంగం, న్యాల్కల్, మొగుడంపల్లి, జహీరాబాద్ మండలాల్లోని రోడ్ల పరిస్థితి మరీ అధ్వానంగా తయారైంది. ఏ గ్రామానికి వెళ్లాలన్నా మోకాలు లోతు గుంతలే దర్శనమిస్తున్నాయి. రాత్రి వేళల్లో ప్రయాణించాలంటే గుంతలు కనపడకపోవడంతో తరచూ ప్రమాదాలకు గురై అనేక మంది ఆసుపత్రి పాలవుతున్నారు.

గత నెల రోజుల వ్యవధిలోనే జహీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో 50 నుండి 60 మంది రోడ్లపై గుంతల్లో పడి క్షతగాత్రులుగా మారినట్టు పోలీసులు, ప్రభుత్వ వైద్యశాల తెలిపిన వివరాల ప్రకారం తెలుస్తోంది. ప్రధానంగా జహీరాబాద్ నుంచి బీదర్ వెళ్లే రోడ్డు, జహీరాబాద్ నుండి బోనస్పూర్, జాడిమల్కాపూర్, మొగుడంపల్లి, బోనమ్మపల్లె ,చిరాకు పల్లి, గోవనపల్లి, హుగ్గెల్లి వెళ్లే రోడ్డు, జహీరా బాద్ నుండి కోహిర్ రోడ్డు, జహీ రాబాద్ నుండి ఝరాసంగం వెళ్లే రోడ్డు జహీరాబా ద్ నుండి దిగువాల్ చిలక పల్లి వెళ్లే రోడ్డు, జహీరాబాద్ నుండి అల్గోల్ పుట్టపల్లి బస్తాపూర్ వెళ్లే రోడ్డులు అల్లిపూర్ నుండి కొత్తూరు వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నాయి. అలాగే ఆయా రోడ్లకు అనుసంధానంగా ఉన్న బ్రిడ్జీలు సైతం కూలిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. జహీరాబాద్ నుంచి బీదర్ వెళ్లే రోడ్డుపై ఇటీవలే నారింజ డ్యాం వద్ద జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా ఒకరికి తీవ్ర గాయా లయ్యాయి. అల్లిపూర్ నుండి కొత్తూరు వెళ్లే రోడ్డుపై ఇటీవలే గుంతలను తప్పించబోయిన ఓ బైక్ రోడ్డు పై గల ప్రయాణికుడిని ఢీకొట్టింది. అల్గోల్ నుంచి పొడిపల్లి వెళ్లే రోడ్డుపై, జహీరాబాద్ నుండి అల్గోలు వెళ్లే రోడ్డుపై రెం డు బ్రిడ్జిలు కూలిపోయే దశకు రావడంతో కార్లు, ద్విచక్ర వాహనాలు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నాయి. తమ గ్రామానికి వెంటనే రోడ్డు వేయాలని అల్గోల్ గ్రామానికి చెందిన ప్రజలు ఇటీవలే రోడ్డుపై బైఠాయించి ధర్నా చేసిన విషయం తెలిసి ందే. చివరికి సెట్విన్ ఛైర్మెన్ గిరిధర్ రెడ్డి బృందం అక్కడికి వెళ్లి గ్రామస్తులను నచ్చజెప్పి నెల రోజుల్లో రోడ్డు వేయిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమి ంచారు. ఇదే బాటలో నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రజలు ఆందోళనకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తుంది.

నియోజకవర్గంలో ఆర్అండ్‌బి శాఖకు చెందిన రోడ్లు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయని ఆర్అండ్‌బి డి.శ్రీనివాస్ తెలిపారు.ఈ విషయమై ఇప్పటికే ప్రాథమిక అంచనా ప్రకారం నివేదికలు ఉన్నతాధికారులకు పంపించామన్నారు.



నామకరణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్హేర్

పెద్దశంకరంపేట మండల పీఏసీఎస్ ఛైర్మెన్ సంజీవరెడ్డి మనుమని నామకరణ మహోత్సవం నిజాంపేట్ మండల కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ నామకరణ మహోత్సవ కార్యక్రమానికి నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.కార్యక్రమంలో తాజా మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యు లు డా.ఆలీ, నాయకులు మాణిక్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పీరయ్య తదితరులు పాల్గొన్నారు.



వర్షాలకు పంట నీటిపాలు..

నవతెలంగాణ-న్యాల్‌కల్

అకాల వర్షాల వల్ల ప్రతీయేడు అన్నదాత నష్టపోతూనే ఉన్నాడు. పంటలు ఏపుగా పెరుగుతున్న సమయంలో కొన్ని రోజుల క్రితం రోజుల తరబడి వర్షాలు కురియడంతో నీరు నిలిచి చాలా పంటలు దెబ్బతిన్నాయి. తాజాగా ఆదివారం అకస్మాత్తుగా కురిసిన వర్షాల వల్ల ఆ మిగిలిన పంటలు కూడా నీటిపాలయ్యాయి. పత్తి, కంది, సోయా, పెసర, మినుము పంటల్లోకి నీరు చేరి తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. దెబ్బతిన్న పంటలను పరిశీలించి.. నష్టపరిహారం అందించాలని ప్రభుత్వానికి బాధిత రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బొల్లారం మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ అన్నారు. స్వచ్ఛతా హి సేవ- 2024 కార్యక్రమంలో భాగంగా కమిషనర్ ఆదేశాలతో కుడికుంట పరిసరాలను ఆదివారం శుభ్రం చేశారు.మున్సిపల్ సిబ్బంది, ఉషా లక్ష్మి విల్లాస్ వారు శ్రమదానం నిర్వహించారు.

డీలర్ల బహిరంగ సభకు తరలి రావాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

పటాన్‌చెరువులోని జీఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో రేపు(మంగళవారం) ఉదయం 10 గంటలకు నిర్వహించే రేషన్ డీలర్ల బహిరంగ సభకు డీలర్లు బాధ్యతగా తరలిరావాలని న్యాల్‌కల్ మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు బి.పాండురంగారెడ్డి పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారం కోరుతూ నిర్వహిస్తున్న ఈ బహిరంగ సభకు విచ్చేసి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



శివాలయానికి రెండు లక్షల విరాళం

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో నూతనంగా నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగ శివాలయానికి మాదారం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ లక్ష్మ గౌని సరితా సురేందర్ గౌడ్ ఆదివారం రెండు లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు సురేందర్ గౌడ్ బృందాన్ని అభినందించారు. అనంతరం మాజీ సర్పంచ్ సరితా సురేందర్ గౌడ్ మాట్లాడుతూ.. ఈశ్వరుడి కరుణా కటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాదారం గణేష్, ప్రతినిధులు బురెడ్డి గారి రాజేందర్ రెడ్డి ,అంతి రెడ్డి గారి అనిల్ రెడ్డి మంద రమేష్, బండి మహేందర్ గౌడ్, బుక్క శ్రీకాంత్, ఫణి గుప్త, లక్ష్మణ్ గుప్త, బృందం పాల్గొన్నారు.



వంటగ్యాస్ సబ్సిడీ పత్రాలు, సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని తాటిపల్లి గ్రామంలో లబ్దిదారులకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్తపల్లి భాస్కర్ రెడ్డి లబ్దిదారులకు రూ.500 గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పత్రాలను ఆదివారం అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన నరసయ్యకు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.60 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ వీరశెట్టి, గ్రామ నాయకులు శివశంకర్ పాటిల్, సంగుశెట్టి, సునీల్, మల్లికార్జున్, నాగేష్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఆపన్నహస్తం సీఎం సహాయనిధి

- పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- 118 మంది లబ్ధిదారులకు రూ.43 లక్షల చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, డివిజన్లు, మున్సిపాల్టీలకు చెందిన 118 మంది లబ్ధిదారులకు మంజూరైన 43 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఆదివారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామన్నారు. వచ్చే నెలలో అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు అందించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నగేష్ యాదవ్, నరసింహారెడ్డి, వెంకటేష్, రాము,రాజు, సంజీవరెడ్డి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ





నవతెలంగాణ-కల్హేర్

కల్హేర్ మండలంలోని ఇంద్రనగర్ తాజా మాజీ సర్పంచ్ భర్త రాములు నాయక్‌కు ఇటీవల ఆపరేషన్ జరిగింది. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆదివారం వారి ఇంటికి వెళ్లి అతన్ని పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదే మండలంలోని అల్లికాన్‌పల్లి గ్రామానికి చెందిన గణపతి కుమారుడు జీవన్ చెరువులో పడి మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మనోధైర్యం అందించారు.

మండలంలోని రాపర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు చాకలి లింగమయ్య, సంగమ్మ, మరియు దూదేకుల చాంద్ పాషా ఇటీవల మరణించడంతో.. వారి ఇండ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో తాజా మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ ఆలీ, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గారెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ సంగారెడ్డి, వైస్ ఛైర్మన్ డి.సాయిబాబా గౌడ్, ఉపసర్పంచ్ నాగనాథ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై అలుపెరుగని కృషి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

విద్యారంగ సమస్యలపై పీఆర్టీయూ అలుపెరుగని కృషి చేస్తున్నదని రాష్ట్ర అసోసియేట్ దేవిసింగ్ అన్నారు. నిజాంపేట్ మండలం నూతనంగా ఏర్పడిన సందర్భంగా కోఆర్డినేటర్ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతన నిజాంపేట్ మండలానికి పీఆర్టీయూ టీఎస్ కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవడానికి మండల కోఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. పీఆర్టీయూ సంఘం ఉపాధ్యాయులకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ మధ్యనే దాదాపు 40 వేల బదిలీలు, 20వేల మంది ఉపాధ్యాయులకు పదోన్న తులు అలాగే కేజీబీవీ ఉపాధ్యాయులకు బదిలీలు, ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులకు బదిలీలు జరగడంలో పిఆర్టి యు సంఘం శక్తి వంచన లేకుండా కృషి చేసిందన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ బాధ్యులు బిరాదర్ రాజు, శివరాం నాయక్,స్వప్న, ప్రవీణ్‌కుమార్, విట్టల్ నాయక్, పాండు రంగారెడ్డి, రమేష్, ప్రాథమిక సభ్యులు శ్వేత నాగజ్యోతి, మౌనిక, అరుణజ్యోతి,రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు..

సీఎస్ఐ సెంట్రల్ చర్చి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






నవతెలంగాణ-చౌటకూర్

సీఎస్ఐ సెంట్రల్ చర్చి 16 ఏండ్ల ఆవిర్భావ వేడుకలను ఇన్చార్జి గురువులు రవికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆరాధనకు ముఖ్య అతిథిగా మెదక్ అధ్యక్ష మండల రిటైర్డ్ బిషప్ టీఎస్. కనక ప్రసాద్ తండ్రి హాజరయ్యారు. అనంతరం ఆయన మాటాడుతూ.. 16 సంవత్సరాల ఆవిర్భావ వేడుకలు జరపడం, సాంస్కృతిక కార్యక్రమాలు, భోజనాలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రెవ.గాబ్రియల్, రెవ.సత్యానందం, రెవ.ప్రభుదాస్, రెవ.డేవిడ్, రెవ.జ్యోతి రాజ్, రెవ.భాస్కర్, కమిటీ మెంబర్స్, యూత్ సభ్యులు, సండే స్కూల్ విద్యార్థులు, క్రైస్తవ సంఘస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తిరుపతి ఆలయ ప్రతిష్టను కాపాడుకోవాలి



నవతెలంగాణ- సదాశివపేట

ప్రఖ్యాతి గాంచిన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రతిష్టను భంగపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని జంగమ అర్చక పురోహితులు మహేష్ స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే తిరుమ ల తిరుపతి స్వామి వారి లడ్డు ప్రసాదానికి ఎంతో విశిష్టత ఉన్నదని.. అలాంటి లడ్డూలో కూడా కల్తీ జరగడం విచారకరమన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా జంతువుల కొవ్వు పదార్థాలు కలిపి తయారు చేయడం దుర్మార్గమన్నారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా తిరుమల తిరుపతి పాలక మండలి వారు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన దేవస్థానం నిత్య కైకార్యాలకు కావాల్సిన సామాగ్రిని దేవస్థానమే ఏర్పాటు చేసుకునే విధంగా ఒక కొత్త వ్యవస్థను రూపు దిద్దుకుంటే బాగుంటుందన్నారు.

జోరుగా అక్రమ నిర్మాణాలు

కన్నెత్తి చూడలేని అధికారులు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఒక పేదవాడు వంద గజాల్లో ఇల్లు నిర్మించుకుంటే వేదింపులకు పాల్పడే అధికారులు సర్వే నెంబర్ 81, 84 ఎస్ రిచ్ ఇండస్ట్రీయల్ ఏరియాలో ఎలాంటి అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున షెడ్లు నిర్మిస్తున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత నెల రోజులుగా షెడ్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. పోలీస్ స్టేషన్‌కి వెళ్లే ప్రధాన రహదారిపై డ్రైనేజీ పైప్ లైన్లుతో పాటు షెడ్ నిర్మాణం జరుగుతున్నా మున్సిపల్ అధికారులు కన్నెత్తి చూడటం లేదని ఆరోపిస్తున్నారు. దాంతో మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. ఇప్పటికైనా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి.. అనుమతి లేకుండా నిర్మిస్తున్న నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రతీ కార్యకర్తకు అండగా బీఆర్ఎస్..



నవతెలంగాణ-కల్హేర్

ప్రతీ కార్యకర్తకు అన్ని వేళల్లో బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని మీర్ఖాన్‌పేట్ గ్రామానికి చెందిన కూలి శేఖర్ కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందాడు. మృతునికి బీఆర్ఎస్ సభ్యత్వం ఉండడంతో.. పార్టీ బీమా కింద మంజూరైన రూ.2లక్షల చెక్కును అతని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఏ రాజకీయ పార్టీలోనూ బీమా లేదని.. కేవలం బీఆర్ఎస్‌లోనే ఉన్నదన్నారు. సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తు.. పార్టీ బీమా కింద రూ.2లక్షలను అందిస్తూ వారి కుటుంబానికి అండగా నిలుస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, పార్టీ అధ్యక్షులు రామ్‌సింగ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ, మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గారెడ్డి, పీఏసీఎస్ ఛైర్మెన్ సంగారెడ్డి, వైస్ ఛైర్మన్ డి.సాయి బాబా గౌడ్, తాజా మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ అర్ధ శతాబ్దోత్సవ సభను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

పీడీఎస్‌యూ అర్ధ శతాబ్దోత్సవ సభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. సురేష్ పిలుపునిచ్చారు. 50ఏండ్ల ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి ఉద్యమ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరుగు సభను జయప్రదం చేయాలని రూపొందించిన గోడ పత్రికను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. శాస్త్రీయ విద్యా కామన్ విద్యా విధానం, సమ సమాజం, నూతన ప్రజాస్వామిక విప్లవం లాంటి ఉన్నతమైన ఆశయాలతో ఏర్పడి.. 50ఏండ్ల విప్లవ ప్రస్థానంలో విద్యార్థుల పక్షాన పీడీఎస్‌యూ బాధ్యతగా కొట్లాడుతూనే ఉన్నదన్నారు. విద్యా ప్రవేటీకరణ, కార్పొరే టీకరణకు వ్యతిరేకంగా పోరాడిందన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో మతోన్మాద విషకత్తులకు కామ్రేడ్ జార్జిరెడ్డి బలయ్యాడని.. అదే దారిలో చంద్రశేఖర్ ప్రసాద్ శ్రీ పద, శ్రీహరి రంగవల్లి ఎందరో అమరులయ్యారన్నారు. ఈకార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్య క్షులు సందీప్ డివిజన్ నాయకులు బన్నీ సాత్విక, సిద్దేశ్వర్, శ్రీనిధి మల్లేశ్వరి శివ, సాయిసురేష్, శ్రీకాంత్, హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరకు ట్యాబ్లెట్ల విక్రయం



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ పట్టణంలో సుమారు 80 వరకు మెడికల్ షాపులు ఉన్నాయని.. అందులో అధిక ధరలకు ట్యాబ్లెట్లు విక్రయిస్తున్నారని కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్ ఆరోపించారు. జిల్లా ఔషధ తనిఖీ అధికారులు మెడికల్ యజమానులతో కుమ్మక్కయ్యారని..మెడికల్ షాపులను తూతూ మంత్రంగా తనిఖీ చేస్తున్నారని విమర్శించారు. ఖేడ్ పట్టణంలోని ఒకటి, రెండు దుకాణాల్లో మాత్రమే తక్కువ ధరకు మందులు విక్రయిస్తున్నారని.. మిగతా దుకాణాల్లో చాలా ఎక్కువ ధరలకు అమ్ముతున్నారన్నారు. ఎవరో కొందరు నిలదీస్తే తప్పా.. డిస్కౌంట్ ఇవ్వడం లేదన్నారు. కాబట్టి తక్షణమే జిల్లా యంత్రాంగం స్పందించి.. అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు దత్తు, నాయకులు రాములు పాల్గొన్నారు.

దాదిగూడెం నూతన మత్స్య శాఖ ఆవిర్భావం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని ఊట్ల గ్రామపంచాయతీ మదిర ప్రాంతమైన దాదిగూడెం గ్రామంలో నూతన మత్స్యకార సంఘాన్ని ఏర్పాటు చేశారు. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ చేతుల మీదుగా ఆదివారం ఆ సంఘం ప్రతినిధులు పత్రాలు అందుకున్నారు. కాగా ఈ సంఘానికి ఐదు కుంటలు కేటాయించారు. 20ఏండ్ల నుంచి ఉన్న సమస్యను రెండు గ్రామాల ప్రజలు పరిష్కారం చేసుకోవడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేశారన్నారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన నీలం మధు ముదిరాజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వావిలాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ ఛైర్మెన్ గడ్డపోతారం మద్దూర్ పటేల్ మాణిక్యరావు, సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ సుంకర బోయిన మహేష్, దాదిగూడెం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దాది రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
మెదక్
3
సోమవారం 23 సెప్టెంబర్ 2024 www.navatelangana.com

వెంకటరత్నాపూర్‌లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం



నవతెలంగాణ-తూప్రాన్

మండలంలోని వెంకటరత్నాపూర్ మండలం ఆదివారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని గ్రామస్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛతా హి సేవా 2024 పక్షోత్సవాల కార్యక్రమాన్ని అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్నారు. స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత పేరుతో గ్రామంలో కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఏ మల్లేష్, మాజీ వార్డు సభ్యులు సంజీవ్, జి.కిషన్, చిన్న మల్లేష్, డి.మల్లేష్, జి.యాదగిరి రాములు, ఏ.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నలంద కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవ తెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ నలంద జూనియర్ కళాశాల 2004-06 విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థిని, విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా ఆదివా రం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా అధ్యాప కులకు జ్ఞాపికలను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నలంద విద్యాసంస్థల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ డాక్టర్ పివి రమణ, ఇంచార్జి రవీందర్, అధ్యాపకులు సంజీవ్, మురళీకృష్ణ,హరిశ్, పూర్వ విద్యార్థులు మహేష్, బాలు, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ వార్డెన్ బదిలీ



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

మండల కేంద్రంలోని గిరిజన బాలురుల వసతి గృహంలో దండు సత్యనారాయణ వార్డెన్‌గా విధులు నిర్వహిస్తూ సిద్దిపేటకు బదిలీపై వెళుతున్నట్లు చెప్పారు. ఆదివారం శంకరంపేటలోని గిరిజన బాలురుల వసతి గృహంలో ఆయనకు హాస్టల్ సిబ్బంది సన్మాన సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వార్డెన్ సత్యనారాయణ మాట్లాడుతూ గత 11 సంవత్సరాల నుంచి గిరిజన బాలురుల వసతి గృహంలో హాస్టల్ వార్డెన్‌గా విధులు నిర్వహించానని ఆనందం వ్యక్తం చేశారు. బదిలీపై సొంత జిల్లా సిద్దిపేట గిరిజన హాస్టల్ వార్డెన్‌గా వెళుతున్నట్లు తెలిపారు. నర్సాపూర్ నుంచి బదిలీపై వచ్చిన వి.దర్శన్ చిన్న శంకరంపేట గిరిజన బాలురుల వసతి గృహం వార్డెన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక హాస్టల్ వార్డెన్ తులసిరాం, యాదగిరి, వేణుమాధవ్, సత్యనారాయణ, హాస్టల్ కుకింగ్ మాస్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్‌లలో వాటర్ పైప్ లైన్‌కు మరమ్మత్తులు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీలోని డబుల్ బెడ్ రూమ్‌లలో వాటర్ పైప్ లైన్ డ్యామేజ్ కావడంతో ఆదివారం వాటర్ పైప్ లైన్ సమస్యను పరిష్కరించడానికి గుంతలు తీసి మరమ్మత్తులు చేపట్టారు. డామేజ్ అయిన పైపును సిబ్బంది సరి చేశారు.

కడేపు సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించిన సునీత లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-పాపన్నపేట

ఇటీవల కాడేపు సుధాకర్ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఆదివారం మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కౌడిపల్లి మండలం ముత్రాజ్ పల్లి మాజీ ఎంపిటిసి గుంజర ప్రవీణ్ కుమార్ మామ కాడపు సుధాకర్ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, నాగ్సన్పల్లి మాజీ సర్పంచ్ ఎల్లం ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

హవేలీ ఘణపూర్ మండలంలోని సర్దన గ్రామానికి చెందిన పిల్లి కృష్ణ -



బాగ్య దంపతుల పెద్ద కుమార్తె వెంకటలక్ష్మి (వర్ష) అనారోగ్యంతో మృతి చెందారు. సర్దన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతుంది. చదువు, ఆట పాటల్లో చాలా చురుకుగా ఉండేది. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న వర్ష వారం రోజుల క్రితం ఆదివారం హైదరాబాద్‌లోని ఒక ప్రయివేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందింది. విషయం తెలుసుకున్న సర్దన గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడంతో పాటు, ఆ కుటుంబానికి తమ వంతుగా రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న సర్దన గ్రామానికి చెందిన కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

బి కొండాపూర్‌లో వినాయకుని నిమజ్జనం

నవతెలంగాణ-చేగుంట

మండలంలోని బి కొండాపూర్ గ్రామంలో ఆదివారం అంబేద్కర్ యూత్



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో రూ.51 వేలకు భక్తులు వేలం పాట పాడి వినాయకుడి లడ్డును కైవసం చేసుకున్నారు. బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి హాజరై వినాయకుడికి పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ బాల్ నర్స్, మాజీ ఎంపిటిసి గూటం నవీన్‌లను అంబేద్కర్ యూత్ సభ్యులు పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు బి.అర్జున్, దయాకర్, ప్రశాంత్, అనిల్, బాలకిషన్, నర్సింలు, ప్రశాంత్, నాగరాజు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

యువసేన యూత్ గట్లమల్యాల నూతన కార్యవర్గం నియామకం



నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం గట్లమల్యాల యువసేన యూత్ నూతన కార్యవర్గాన్ని యూత్ సభ్యులు ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా గుడిపల్లి సర్వేశ్, ఉపాధ్యక్షుడిగా రంగు సాయి చరణ్, ప్రధాన కార్యదర్శులుగా సందబోయిన హరీశ్, కోశాధికారిగా కారు హరీశ్, ఉప కార్యదర్శిగా గజ్వెల్లి రాజకుమార్‌గా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కొంపల్లి శ్రీను, దండ్ల ఆంజనేయులు, కొండూరి హరీశ్, బల్లికొండ వంశీ, చందబోయిన నరేశ్‌లను నియమించారు.

రాజ్యాధికారమే ముదిరాజుల లక్ష్యం

- ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్
- ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



నవతెలంగాణ-రామాయంపేట

రాజ్యాధికారమే లక్ష్యంగా ముదిరాజులు ఐక్యంగా ముందుకు సాగాలని, ఇందుకోసం ప్రతి ఒక్కరు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలని అఖిల భారత ముదిరాజు మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మెదక్ జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం రామాయంపేట పట్టణంలోని వినాయక ఫంక్షన్ హాల్లో జరిగింది.. ఈ కార్యక్రమానికి ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్టి రాజు ముదిరాజ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కాసాని వీరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల మంది ముదిరాజులు ఉన్నారని, ఇంతమంది ఉన్నా ఏ పదవి లేదన్నారు.మనందరం కష్టపడి శ్రమిస్తే తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాధికారం వైపు అడుగులు పడతాయని తెలిపారు. బలమైన నాయకుడు ఉంటే ఏ ప్రభుత్వమైనా దిగివస్తుందని, దామాషా ప్రకారం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పార్టీలు సీట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గత 15 సంవత్సరాల నుంచి ముదిరాజ్ జాతీయ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ రాష్ట్రవ్యాప్తంగా చేసిన ఉద్యమాల ఫలితంగా అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ముదిరాజులను బిసి డి నుంచి బిసి ఏ లోకి మార్చినా, ప్రస్తుతం అమలు కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాంతంలో ముదిరాజులు అనేక సంవత్సరాల నుంచి సామాజిక, విద్య, ఆర్థిక , ఉద్యోగ రంగాలలో వెనుకబడి నెట్టి వేయబడ్డామని తెలిపారు. చిన్న నీటిపారుదల రంగంలోను, ఇతర వృత్తుల పైన ఆధారపడి జీవిస్తూ, అత్యంత నిరుపేద స్థాయిలో ఉండి విద్య, ఉద్యోగ రంగాలలోనే కాక, రాజకీయంగా కూడా చాలా వెనుకబడి ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులను బిసి డి నుంచి బిసి ఏ లోకి మారుస్తామని హామీ ఇచ్చిన సంగతి ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం వెంటనే మత్స్యకారుల అభివృద్ధికి వెయ్యి కోట్లు నిధులను మంజూరు చేసి 75% సబ్సిడీతో సంక్షేమ పథకాలు చేపట్టాలని, అలాగే తెలంగాణ మత్స , అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేసి తగిన నిధులను కేటాయించాలని, దానికి ఒక ముదిరాజును మాత్రమే చైర్మన్‌గా నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ముదిరాజు ఫైనాన్స్ కార్పొరేషన్‌కు సరిపడ నిధులు కేటాయించి, అసంఘటిత రంగంలో కార్మికులుగా ఉన్న వారికి గుర్తింపు కార్డు ఇచ్చి, వారిని ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇతర బీసీ కులాలు, చేనేత కార్మికులకు గౌడ కులస్తులకు ఇచ్చినట్లు గానే ముదిరాజు మత్స్యకారులకు 50 సంవత్సరాలు నిండిన వారికి కూడా ఆసరా పింఛన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం ఉన్న ముదిరాజులకు రాజకీయ రంగంలో సరైన ప్రాతినిధ్యం లేనందున, చట్టసభలలో, జిల్లా పరిషత్ ఎన్నికలలో, స్థానిక సంస్థల ఎన్నికలలో, కార్పొరేషన్ ఎన్నికలలో అవకాశం కల్పించాలని కాసాని వీరేష్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు సపాన్ దేవ్, నారాయణ, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రావుల జగదీశ్వర్ ప్రసాద్, ముదిరాజ్ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తప్ప కుమార్, మత్స్యకారుల సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పుష్పలత, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి బిక్షపతి, జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డమీద సుజాత, హైకోర్టు అడ్వకేట్లు డిఎల్ పాండు, వినోద్, రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్ చిలక గంగాధర్, పిఏసిఎస్ డైరెక్టర్ పోచమ్మల ఐలయ్య, మండల యువత అధ్యక్షులు ఉమా మహేష్, స్థానిక నాయకులు పోచమ్మల సిద్ధిరాములు, రెడ్డిమైన నరేష్, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, దేవుని రాజు, దేవుని నర్సింలు, తోపాటు పలువురు పాల్గొన్నారు.



ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి చేయూత

- ఫర్నిచర్ అందించిన జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, పూర్వ విద్యార్థులు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ ప్రభుత్వ కళాశాల పూర్వ విద్యార్థి అయిన జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ కుడిపూడి శ్రీనివాస్ ఫౌండేషన్ తరుపున కళాశాలకు ఫర్నిచర్ అందజేశారు. 20 కుర్చీలను కళాశాల అధ్యాపక బృందానికి అందజేశారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థిని వాసవి వికలాంగురాలు కావడం చేత వీల్ చైర్‌ను జి.యం.ఆర్ పోచంపల్లి ఎక్స్ ప్రెస్ హైవే మేనేజర్లు వెంకటరమణ, లక్ష్మణరావు అందించారు. ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థుల ఏకాగ్రతను దెబ్బతీసేలా ప్రస్తుత సమాజంలో సినిమాలు, పార్టీలు, డ్రగ్స్ మహమ్మారిలా తయారయ్యాయన్నారు. వీటన్నింటికీ దూరంగా ఉంటూ కష్టపడి ఇష్టపడుతూ చదివి దేశరాతను మార్చే భావి భారత పౌరులుగా తయారవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా మేనేజర్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య అనేది విద్యార్థి జీవితంలో ముఖ్యమైన టర్నింగ్ పాయింట్ అని, ఎవరైతే ఇప్పుడు కష్టపడి చదువుతారో వారు జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని తెలిపారు. అంతేకాకుండా కళాశాలలో ఫ్రెషర్స్ పార్టీ సందర్భంగా జి.యం.ఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, తనతోపాటు చదువుకున్న సి.ఈ.సి 2000-2002 బ్యాచ్ మిత్రులందరితో హాజరై కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు, సభలు సమావేశాలు నిర్వహించడానికి ఉపయోగపడేలా రూ.10 వేల విలువచేసే సౌండ్ బాక్స్‌ను మిత్రులందరి సహకారంతో అందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కళాశాలలో చదువుకుని ప్రస్తుతం చాలామంది ఉన్నత స్థాయిలో ఉన్నారని, వారందరినీ ఒక సమూహంగా చేసి కళాశాల అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామన్నారు. కళాశాల పూర్వ విద్యార్థి అమృతరావు, కన్యాలాల్‌లు మాట్లాడుతూ మున్ముందు కళాశాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకరావలని కళాశాల ప్రిన్సిపాల్, మిగతా అధ్యాపక బృందాన్ని కోరారు. జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్, కళాశాల పూర్వ విద్యార్థులు అందించిన సహకారానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రభావతి అభినందలు తెలిపారు. భవిష్యత్తులో కళాశాలకు ఇదేవిధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, పూర్వవిద్యార్థులు, విద్యార్థులు ప్రమీల, రాణి, గోవర్ధన్, నాగరాణి, పూజ, గోపి, మహేందర్, గణేష్, మంజుల, మిత్రులు అమృతరావు, శ్రీనివాస్, కన్యలాల్, ఆదినారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

కొండపాక దేవాలయంలో చోరీకి విఫలయత్నం

- దొంగలను పట్టుకున్న గ్రామస్తులు

నవ తెలంగాణ-కొండపాక

కొండపాక లోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో చోరీకి విఫలయత్నం జరిగింది. చోరీకి పాల్పడుతున్న ఇద్దరు దొంగలను గ్రామస్తులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే కొండపాక గ్రామ శివారులోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో శనివారం రాత్రికి సుమారు 11:30 ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులు దేవాలయ ఆవరణలో ఉన్న విషయాన్ని వ్యవసాయ పొలం పనులకు వెళ్తున్న వారు గమనించి నిలదీశారు. తాము దేవాలయంలో నిద్ర చేయడానికి వారు అనుమానస్పదంగా చెప్పడంతో గ్రామస్తులు వారిని నిలదీయగా, వారిలో ఒకడు కత్తితో గ్రామస్తులను బెదిరించాడు. భయానికి గురైన గ్రామస్తులు ఊర్లోకి వెళ్లి మరి కొంతమందికి సమాచారం ఇచ్చి దేవాలయం వచ్చేదారుల వద్ద కాపలా కాసి దేవాలయం వద్దకు కొంతమంది వెళ్లారు. అప్పటికే దేవాలయంలోని హుండిని దొంగలు





పగలగొట్టారు. దేవాలయంలో ఉన్న ఇద్దరు వ్యక్తులను గ్రామస్తులు పట్టుకొని ప్రశ్నించగా ఒకరు కుకునూరుపల్లి, మరొకరు కిష్టాపూర్ అని తేలింది. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వారిద్దరిని పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయమై కుకునూరు పల్లి పోలీస్‌లను సమాచారం కోసం అడగ్గా, సమాధానం ఇవ్వకుండా దాటవేశారు.

24న జాతీయ మాలమహానాడు రాష్ట్ర విస్తృత సమావేశం

- మాలలందరూ తరలి రావాలి
- సిద్దిపేట జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు మండలయాదగిరి



నవ తెలంగాణ-మిరుదొడ్డి

ఈనెల 24న జాతీయ మాల మహానాడు సమావేశం ఈ నెల 24వ తేదిన నిర్వహించడం జరుగుతుందని మాల మహానాడు సిద్దిపేట జిల్లా పత్తి కమిటీ సభ్యులు యాదగిరి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పొలిట్ బ్యూరో చేర్మెన్ ర్యాకం శ్రీరాము హాజరయ్యే ఈ సమావేశంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు. రాష్ట్రంలో మాలలపై జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొనడానికి, రాజకీయ, న్యాయ పోరాటానికి సన్నదం కావడానికి, భవిష్యత్ కార్యాచరణపై చర్చించడానికి క్రియాశీలకంగా ఉన్న మాలమహానాడు నాయకులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు మండలఅధ్యక్షులు దార స్వామి సీనియర్ నాయకులు దార మల్లయ్య గ్రామ అంబెడ్కర్ సంఘం అధ్యక్షులు మద్దెల రాజేశం సీనియర్ మద్దెల సుదర్శన్ అక్బర్ పేట భూంపల్లి గ్రామ మాలమహానాడు అధ్యక్షులు మండల సుమన్ దార రమేష్ మద్దెల రాములు మద్దెల కార్తీక్ అల్లిబిల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మల్టీపర్పస్) 2007 సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం మోకిడి నరసింహ ప్రైవేట్ గార్డెన్‌లో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి టీపీటీఎఫ్ సీనియర్ నాయకులు జి.తిరుపతిరెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థుల నుంచి యువకులుగా మారిన మీరు, సమాజంలో మానవ విలువలను పెంపొందించాలని, స్నేహ పూర్వక వాతావరణంలో జీవనం కొనసాగించాలన్నారు. కుల మతాలకతీతంగా, కష్టసుఖాల్లో పాలుపంచుకొని సమాజాభివృద్ధి కోసం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం, నిరంతరం కృషి చేయాలని కోరారు. విద్యార్థులుగా స్వయం ఉపాధితో జీవనం కొనసాగిస్తూ, మంచి మనుషులుగా ఉంటూ, గురువులందరికీ పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గురువులైన జీ.తిరుపతిరెడ్డి, అంజయ్య, జమీర్ మొహియొద్దీన్, నరసింహారెడ్డి, శ్రీనివాస్, అశోక రెడ్డి, రవీందర్ రెడ్డి, నాగరాజులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులంత పాత జ్ఞాపకాలతో తమ అనుభవాలన్నీ పంచుకొని, ప్రభుత్వపాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులంతా సంతోషంగా ఆటపాటలతో గడిపారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



నవతెలంగాణ జగదేవపూర్

మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన మాచర్ల మల్లయ్య సపాయి కార్మికులు, అదే గ్రామానికి చెందిన బోన కొల్లూరి కార్తీక్, అలిరాజ్ పేట గ్రామానికి చెందిన ధ్యాప ప్రభుత్వ ఉపాధ్యాయులు వెంకటస్వామి ఇటిక్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు తండ్రి ముత్తయ్యలు మృతి చెందిన విషయం తెలుసుకున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డితో కలిసి ఆదివారం పరామర్శించారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి ఆత్మలకు శాంతి కలగాలని కోరుకున్నారు. వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ అని అన్నారు. పరామర్శించిన వారిలో వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ భాస్కర్, సీనియర్ నాయకులు లక్ష్మ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, జగదేవపూర్ మాజీ సర్పంచ్ కరుణాకర్, నాయకులు రాజేందర్ రెడ్డి,లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రామ్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మల్లికార్జున రెడ్డి, జనార్దన్ రెడ్డి, ఆయూబ్, తదితరులు ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE - AT: MEDAK

O.S. NO. 43 OF 2023

BETWEEN:
Vigram Srinivas Goud .. Plaintiff

AND

Gandla Shankaraiah and (4) Others... .... Defendants

//BY ORDER OF THE HON'BLE PRINCIPAL DISTRIT JUDGE - AT: MEDAK//

To

1) Gandla Shankaraiah S/o. Laxmaiah, aged about 58 years, Occ: Agriculture, R/o. H.No. 1-83, Kalapally Village, Shankarampet A Mandal, Medak District. ...Defendant No.1

2) Bogudala Ravi Kumar S/o. Narayana, aged about 38 years, Occ: Agriculture, R/o. H.No.2-3-145, Mangalpet Village, Narayankhed Mandal, Sang-areddy District. ...Defendant No.2

3) Smt. Guraja Padma W/o. Bhoomaiah, aged about 44 years, Occ: Household, R/o. H.No.2-54, Marshettipally Village, Shankarampet A Mandal, Medak District. ...Defendant No.3

4) Smt. Golla Sayamma W/o. Sailu, aged about 31 years, Occ: Household, R/o.H.No.3-34, Tenkati Village, Shankarampet A Mandal, Medak District. ...Defendant No.4

5) Jakka Sailu S/o. Pochaiah, aged about 37 years, Occ: Agriculture, R/o. H.No.1 4/1, Gottimukkala Village, Shankarampet A Mandal, Medak District. ...Defendant No.5

NOTICE

I am giving notices on behalf of my client i.e., Vigram Srinivas Goud S/o. V. Rama Goud, Occ: Agriculture, R/o. Shankarampet-A Village and Mandal, Medak District., he filed Suit for Perpetual Injunction against Defendants No.1 to 5, in respect of suit schedule properties i.c., 1) The Open Plots bearing No.14, 15, 16 in Sy.No.278/Ru; Sy.No.278/Ruu Adm. 330.00 Sq. Yards., 2) Open Plots bearing No.25 in Sy.No. 278/Ru, 278/Ruu Adm. 110.00 Sq. Yards, 3) Open Plots bearing No.26 & 27 in Sy.No.278/Ru, 278/Ruu Total Adm. 268.00 Sq. Yards. 4) The Open Plots bearing No.28 in Sy.No.278/Ru, 278/Ruu Total Adm. 110.00 Sq. Yards. 5) The Open Plots bearing No.35 & 36 in Sy.No.278/Ru, 278/Ruu Total Adm. 256.00 Sq. Yards. 6) The Open Plots bearing No.45 in Sy.No.278/Ru, 278/Ruu Total Adm. 147.00 Sq. Yards. 7) The Open Plots bearing No.46 in Sy.No.278/Ru, 278/Ruu Total Adm. 110.00 Sq. Yards. 8) The shops bearing No.13 & 14 in Sy. No. 278/Ru, 278/Ruu Total Adm. 133. 20 Sq. Yards., situated at Shankarampet 'A' Village & Mandal, Medak District, Telangana State.

It is submitted that summons were not served the above persons i.e., Defendants No.1 to 5, the Hon'ble Court Ordered to give paper publication, as per the orders of Hon'ble Court, I am giving paper publication.

Giving notices through Paper Publication the above appear persons are through your counsel before this Hon'ble Court on 01-10-2024 at 10:30 AM.

Hence, this Notice.

Date: 21-09-2024
Place: Medak

A. RAVINDER
Enrl.No. TS/750/1992
Advocate, Medak.

హానికరమైన చెత్తను వేరు చేయాలి

- మున్సిపల్ చైర్మన్ రజిత



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఇంటి నుంచి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి చెత్త తోపాటు హానికరమైన చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత అన్నారు. ఆదివారం ఉదయం హుస్నాబాద్ పట్టణంలో మార్నింగ్ వాకర్స్, యోగ సభ్యులకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. యోగ సభ్యులు, వాకర్స్, స్విమ్మర్ సభ్యులతో కలిసి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ, వారంలో రెండు రోజులు శ్రమ దాన కార్యక్రమాలు చేయాలని సూచించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించాలని, ప్లాస్టిక్ వాడడం వల్ల కాలుష్యం పెరిగి పర్యావరణం నాశనమవుతుందన్నారు. ప్లాస్టిక్ కవర్ల బదులు జ్యూట్ బ్యాగులను వాడాలని, పట్టణ ప్రజలందరూ కూడా స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పాల్గొని హుస్నాబాద్ పట్టణాన్ని స్వచ్ఛతలో ముందు ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ అనిత, కౌన్సిలర్లు బోజు రమాదేవి, పున్న సది లావణ్య, భాగ్య రెడ్డి , వాల సుప్రజ, పర్యావరణ అధికారి రవికుమార్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సంపత్, బొలిశెట్టి సుధాకర్, కొమురయ్య, దర్మవీర్ యోగ శిక్షణ సభ్యులు పాల్గొన్నారు.

అందని కాస్మొటిక్ చార్జీలు

- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు గత మూడు నెలల నుంచి కాస్మొటిక్ చార్జిలు అందక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి తెలిపారు. ఆదివారం హాస్టల్ కి వెళ్ళిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఇప్పటి వరకు పెట్టెలు ఇవ్వలేదన్నారు. దుప్పట్లు లేవన్నారు. దోమ తెరలు, కిటికీలు పూర్తిగా పగిలిపోయినట్లు ఆయన పేర్కొన్నారు. హాస్టల్లో ఒక ఫ్యాన్ కూడా తిరగటం లేదన్నారు. వర్షాలకు స్లాబ్ పెచ్చులూడి ఎవరినెత్తి పగులతదో తెలువని పరిస్థితి ఉన్నదన్నారు. వర్షం పడ్డప్పుడు హాస్టల్ నీటితో నిండి చెరువుల తలపిస్తుందని, ఆ నీటిలో విద్యార్థులు స్నానాలు చేస్తే సీజన్ వ్యాధులు వస్తున్నాయన్నారు. ఈ సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు సాయంత్రం సమయంలో ట్యూటర్స్‌ను నియమించాలని, నాణ్యమైన బోజనం అందించాలన్నారు. సకాలంలో కాస్మొటిక్ చార్జిలు అందించి విద్యార్థుల చదువుకు సహకరించాలని ఆయన కోరారు.

ఉపాధ్యాయుల సర్దుబాటు జివోను సవరించాలి

- ఉపాధ్యాయ నియామక ప్రక్రియను వేగవంతం చేయాలి
- టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్



నవతెలంగాణ-చేర్యాల

ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉపాధ్యాయుల సర్దుబాటు జీవో లోపభూయిష్టంగా, ప్రాథమిక పాఠశాలల మనుగడకు తీవ్ర విఘాతంగా ఉందని దాన్ని వెంటనే రద్దుచేసి ఉపాధ్యాయులు, విద్యార్థులకు అనుకూలంగా తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేటట్లు చూడాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేర్యాల మండల కేంద్రంలో ఆదివారం ప్రశాంత్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్దుబాటు జరిగితేనే బోధన సులభతరం అవుతుందనేది నిజమే కానీ ఎఫ్ఎల్ఎన్ అమలవుతున్న ప్రస్తుత కాలంలో ప్రపంచంతో పోటీ పడాలంటే ఉన్నత పాఠశాల మాదిరిగానే ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయున్ని ఇవ్వాలని తెలిపారు. అలా కుదరని పక్షంలో కనీసం 1 నుండి10 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు చొప్పున రేషియో ప్రకారం ఇవ్వాలని కోరారు. ఇటీవల ప్రకటించిన నూతన ఉపాధ్యాయ నియామక ప్రక్రియ ఫలితాలు ప్రకటించిన నేపథ్యంలో సత్వరమే ఉపాధ్యాయుల నియామక ప్రక్రియను చేపట్టి నట్లైతే సమస్య తీవ్రతను కొంతవరకు అధిగమించే అవకాశం ఉందన్నారు. లేని పక్షంలో ప్రాథమిక పాఠశాలల మనుగడకే తీవ్ర ప్రమాదం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఎర్ర చెరువు కట్టపై స్వచ్ఛత హి సేవ



నవ తెలంగాణ-సిద్దిపేట

స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు ఆదేశాలతో బతుకమ్మ పండుగ వస్తున్న సందర్భంగా ఎర్ర చెరువు కట్టపై గుర్రపు డెక్క , చెత్తను తొలగించినట్లు వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ వనిత, వార్డ్ ప్రజలు, మున్సిపల్ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి రూ:1.60 ల ఆర్థిక సహాయం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం కుందనవానిపల్లి గ్రామానికి చెందిన మెతుకు రాజు భార్య మెతుకు రాజ్యలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో రామవరం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1998-1999 పదవ తరగతి చదివిన రాజు స్నేహితులంతా మానవతా దృక్పథంతో తోటి స్నేహితుడి కుటుంబానికి రూ. 1.60 లక్షల సాయం అందించారు. ఈ డబ్బులను రాజు కూతురు సరస్వతి పేరిట ఫిక్స్ డిపాజిట్ చేసి రాజుకు ఆదివారం బాండు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మిత్ర బృందంలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా మేమంతా ముందుండి సహకారం అందిస్తామని తెలియజేశారు.

ఎల్లారెడ్డి మృతి చాలా బాధాకరం




నవతెలంగాణ-తొగుట

సీనియర్ నాయకుడు మాజీ వైస్ ఎంపీపీ పన్యాల ఎల్లారెడ్డి గుండె పోటుతో మరణించడం చాలా బాధా కరమని మాజీ ఏమ్మెల్సీ పారుఖ్ హుస్సేన్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెద్ద మసాన్ పల్లి గ్రామంలో ఎల్లారెడ్డి పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి ప్రజలకు అనేక సేవలు అందిచారన్నారు. ఆయన మృతి వారి కుటుంబ సభ్యులకు తీరని లోటన్నారు.

గుండెపోటుతో ఎంపీఓ మృతి

నవతెలంగాణ-అక్కన్నపేట



సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న కవి కుమార్ ఆదివారం వరంగల్ కాశీబుగ్గలోని ఆయన నివాసంలో గుండెపోటుతో మరణించినట్లు పంచాయితీ కార్యదర్శుల గౌరవ అధ్యక్షుడు మోహన్ నాయక్ తెలిపారు. ఆయన కుమారుడు విదేశాల్లో ఉన్నాడని, ఆయన రావడంతోనే అంత్యక్రియలు నిర్వహిస్తారని తెలిపారు.

బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వరవ్వ కుటుంబానికి గ్రామం మాజీ ఉపసర్పంచ్ గురుక పరశురాములు పరామర్శించారు. అనంతరం వరవ్వ కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేసి అండగా నిలిచారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో దీపంపల్లి కనకయ్య, తంగళ్ళపల్లి బైరవచారి, పాలమాకుల అరుణ్ కుమార్, పాలమాకుల సిద్ధిరాములు, బోయిన సత్తయ్య, బుచ్చగారి శ్రీకాంత్, మిరుదొడ్డి భాను, బుచ్చగారి చందు, ఇదారి నవీన్ , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బాల గణపతి లడ్డు వేలం రూ.209000



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ గ్రామంలో బాల గణపతి నవరాత్రులు పూజలు అందుకున్న శ్రీ మహా గణపతి విగ్రహం వద్ద లడ్డు వేలం పాట శనివారం రాత్రి నిర్వహించారు. మండలంలోనే అత్యధికంగా ధరను ఈ వేలం పాటలో మర్కుక్ మాజీ ఉపసర్పంచ్ మొర్సు భారతమ్మ-సత్యనారాయణ రూ. 2,09,000లకు లడ్డును దక్కించున్నారు.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మొర్సు శ్రీనివాస్ రెడ్డి, మొర్సు శ్రీధర్ రెడ్డి, తదితరులున్నారు.

కడవేరుగు వాగుపై వంతెన (బ్రిడ్జి)నిర్మాణం వెంటనే చేపట్టాలి

- సీపీఐ(ఎం)చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో
- బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం కడవేరుగు వాగు పై వంతెన (బ్రిడ్జి)నిర్మాణం వెంటనే చేపట్టాలని సీపీఐ(ఎం)చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో డిమాండ్ చేశారు. వంతెన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం)మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్మాణ ప్రదేశంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ కడవేరుగు గ్రామ వాగుపై వంతెన(బ్రిడ్జి) నిర్మాణం చేపట్టాలని గత 15 సంవత్సరాలుగా సీపీఐ(ఎం) పార్టీ, ప్రజలు నిరసనలు చేస్తున్నప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, అదే తీరుగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని, వెంటనే రోడ్లు,భవనాల శాఖ అధికారులు చర్యలు తీసుకుని వంతెన నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని తమ పార్టీ ఆధ్వర్యంలో అనేక విధాలుగా నిరసన కార్యక్రమాలు చేపట్టి అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి ఫలితం లేకుండా పోయిందన్నారు. మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తన హయాంలో బ్రిడ్జి నిర్మాణం చేపడతామని మూడుసార్లు పనులను ప్రారంభిస్తున్నట్లు శంకుస్థాపన చేసి టెంకాయలు కొట్టడం జరిగిందన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం కొబ్బరికాయలు కొట్టడం, శంకుస్థాపన, శిలా పలకాలను వేయడం వరకే పరిమితం అయిందని విమర్శించారు. సంబంధిత అధికారులు, ప్రభుత్వం చేతగానితనానికి ఇది నిదర్శనమన్నారు. ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి బ్రిడ్జి నిర్మాణం తన సొంత డబ్బులతోనైనా చేయిస్తానని ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేశారని, గెలిచి 9 నెలలు గడిచినా ఈ ప్రాంత అభివృద్ధి, ప్రజలు, రైతుల సమస్యల పైన దృష్టి సారించకుండా చేర్యాల ప్రాంతానికి చుట్టపు చూపుగా వచ్చి పోవడం తప్ప అభివృద్ధిని పట్టించుకోవడంలేదన్నారు. నియోజకవర్గ అధికార కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి కూడా చేర్యాల ప్రాంత అభివృద్ధి, ప్రజల సమస్యలను మరిచి భూ కబ్జాలు, రియల్ ఎస్టేట్ దందాలు, నామినేటెడ్ పోస్టుల అమ్మకాల వ్యవహారంతో సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలను, అభివృద్ధిని మరిచి వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి, నియోజకవర్గ అధికార పార్టీ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డికి సీపీఐ(ఎం) పార్టీగా మరోసారి గుర్తు చేస్తున్నామని ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే చేపట్టే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కడవేరుగు, పెద్దరాజుపేట, పోతిరెడ్డిపల్లి, నాగపురి, శభాష్ గూడెం గ్రామ ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాన్ని చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి,గొర్రె శ్రీనివాస్, ఎన్. కనకయ్య, దర్శనం రమేష్, పార్టీ శాఖ కార్యదర్శులు మర్యాల సత్తయ్య, గర్నపల్లి చంద్రం, గంధాల బాలు, కార్యకర్తలు ధన్న రమేష్, బొడ్డు ప్రకాష్ ,మేరబోయిన రాజు, మడికొండ పోచయ్య, ల్యాగల చంద్రయ్య, నరసింహారెడ్డి, జోగేల్లి బాల నరసయ్య పాల్గొన్నారు.



తెలంగాణ ఆయిల్ ఫామ్ రైతులకు భారీ ఊరట

- హరీశ్ రావు కృషితో ఆయిల్ ఫామ్ రైతుకు శుభపరిణామం

నవతెలంగాణ -నంగునూరు

తెలంగాణ పామ్ ఆయిల్‌తో రైతులకు భారీ ఊరట లభించింది. గతంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ పామ్ తోటలను పెంచాలని రైతులకు అవగాహన కల్పించారు. సిద్దిపేట జిల్లాలో 12,000 ఎకరాల ఆయిల్ ఫామ్ మొక్కలు నాటించారు. అదేవిధంగా ఆయిల్ పామ్ కర్మాగారాన్ని మండలంలోని నర్మెట గ్రామములో అంకురార్పణ చేశారు. హరీశ్ రావు ఎన్నో సార్లు గత వ్యవసాయ కేంద్రమంత్రికి ఆయిల్ పామ్ ఫార్మర్స్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా వినతి పత్రాలు ఇప్పించారు. సిద్దిపేట జిల్లాలో తొలి క్రాఫ్ నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో కటింగ్ చేసినప్పుడు కేంద్రప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచి ఆయిల్ పామ్ రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దిగుమతి సుంకాన్ని 5.5 శాతం నుంచి 27.5 శాతం వరకు పెంచుతూ కేంద్రం ఉత్తర్వులను జారీ చేసింది. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కి రాష్ట్ర రైతుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో ముడిపాము ఆయిల్ దిగుమతిపై సుంకం ఎత్తివేయడం వలన ఆయిల్ పామ్ గెలల ధర తగ్గి రైతులు నిరాశ పడడమే కాకుండా, కొత్తగా ఆయిల్ పామ్ వైపు సాగు వేయాలనుకున్న రైతులపై ప్రతికూల ప్రభావం చూపించింది. ఇది దృష్టిలో ఉంచుకుని రైతులకు అధిక ధరలను అందించి, రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును లాభసాటిగా చేసి కొత్త రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ముడిపామ్ ఆయిల్‌పై దిగుమతి సుంకాన్ని తిరిగి విధించి దేశీయ పామ్ ఆయిల్ రైతులను ఆదుకొనేవిధంగా చర్యలను తీసుకోవాలని ఇటీవల లేఖ ద్వారా మంత్రి తుమ్మల కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల మన రాష్ట్రానికి విచ్చేసిన కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కి ఈ విషయంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు ఆయిల్ పామ్ రైతులు కూడా ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సెప్టెంబర్ 13 న కేంద్ర ప్రభుత్వం ముడిపామ్ ఆయిల్ దిగుమతిపై సుంకాన్ని 5.5 శాతం నుండి 27.5 శాతం వరకు పెంచుతూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. దీనివలన ఆయిల్ ఫామ్ గెలలు ప్రస్తుతం టన్నుకు రూ. 14,392 లు గా ఉన్న ఆయిల్ పామ్ గెలల ధర టన్నుకు కనీసంగా రూ. 1500



లు నుంచి రూ. 1700 లు వరకు పెరిగి టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ. 16,500 లు దాటే అవకాశం ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో 44,400 ఎకరాల పామ్ ఆయిల్ తోటల నుంచి 2.80 లక్షల టన్నుల ఆయిల్ పామ్ గెలల దిగుబడి వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ దిగుమతి సుంకం పెంచడం వలన 9,366 మంది ఆయిల్ పామ్ రైతులకు అదనంగా లబ్ది చేకూరే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వం (31) జిల్లాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేపట్టేందుకు (14) కంపెనీలకు అనుమతులు ఇచ్చారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సుమారు 2.00 లక్షల ఎకరాలను ఆయిల్ పామ్ సాగు కిందకు తీసుకురావడానికి కృషి చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వలన ఆయిల్ పామ్ గెలల ధర పెరుగుతుంది. అలాగే రాష్ట్రంలో పెరిగిన పంట మార్పిడి ఆవశ్యకత దృష్ట్యా, తెలంగాణ రాష్ట్రంలో పామ్ ఆయిల్ సాగును పెద్ద ఎత్తున చేపట్టుటకు ప్రభుత్వం నిర్ణయించింది.

సీపీఐ(ఎం) పార్టీ నాయకునిపై బురద జల్లే ప్రకటనలు మానుకోవాలి

- కొంత మంది పూటకో పార్టీ మారుతూ మల్లారెడ్డిని విమర్శించడం సిగ్గుచేటు
- కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తన వైఖరి మార్చుకోకపోతే ప్రజాక్షేత్రంలో తన అవినీతిని నిరూపిస్తాం
- సీపీఐ(ఎం) చేర్యాల మండల, పట్టణ కార్యదర్శులు





నవతెలంగాణ-చేర్యాల

మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేర్యాల ప్రాంతానికి ద్రోహం చేస్తూ ప్రాంత అభివృద్ధికి ఆటంకంగా మారడని సీపీఐ(ఎం)చేర్యాల మండల, పట్టణ కార్యదర్శులు కొంగరి వెంకట మావో, రాళ్లబండి నాగరాజులు స్పష్టం చేశారు. చేర్యాల మండల కేంద్రంలోని సీపీఐ(ఎం)కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ముస్త్యాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వెంకట మావో, నాగరాజు మాట్లాడుతూ చేర్యాల ప్రాంతంలో భూ దందాలు నిర్వహిస్తూ, నామినేటెడ్ పదవులను అమ్ముకుంటూ స్వార్థపూరితంగా కొమ్మూరి వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. కొమ్మూరి అవినీతి పనులను సమర్థిస్తున్న కొంతమంది తమ సొంత లాభాల కోసం పూటకో పార్టీ మారుతూ ఏ పార్టీకి అధికారం ఉంటే ఆ పార్టీ లో చేరే స్వార్థపరులతో ప్రజల కోసం నిరంతరం పోరాడే సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డిని విమర్శించే అర్హత వారికి లేదని దీనిని తీవ్రంగా ఖండించారు. సీపీఐ(ఎం) నాయకులు సిద్ధాంతపరంగా నిబద్ధతతో నిరంతరం ప్రజల కోసం పోరాడుతారని ఇందులో భాగంగా చేర్యాల ప్రాంతంలో ప్రాంత అభివృద్ధి కోసం, చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని, కోర్టును ఏర్పాటు చేయాలని, చెరువు మత్తడి భూమిని కాపాడుకోవాలని, వడ్ల కొనుగోలులో జరిగిన అవకతవకలను ఎండగట్టడంలో, అంబేద్కర్ రోడ్డు మూసివేత ను తిప్పి కొట్టడంలోను, ప్రాంత ప్రజల సమస్యల పట్ల నిరంతరం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ప్రజల కోసం నిస్వార్థ రాజకీయాలు చేస్తున్నామన్నారు. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి భూదాన్ భూమిని ఆక్రమించుకోలేదా అని, వెంచర్ లో మున్సిపాలిటీకి కొమ్మూరి ఎంత భూమి ఇచ్చారో చెప్పాలన్నారు. చెరువు మత్తడి పోరాటంలో అఖిలపక్షంతో ఉన్నట్టుండి మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డితో కుమ్మక్కై హైకోర్టులో వేసిన కేసులను నీరుగార్చే విధంగా చేశారని, చేర్యాలకు వచ్చే కోర్టును రాకుండా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ఉండి నిర్లక్ష్యం చేస్తున్నారని, వీటన్నింటినీ ప్రజాక్షేత్రంలో నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తమ పార్టీ చేసేది విమర్శలు కావని ఇవన్నీ వాస్తవాలని, ఈ వాస్తవాలను ఒప్పుకొని వక్ర బుద్ధిని సరి చేసుకోవాలన్నారు. లేని పక్షంలో సీపీఐ(ఎం) పార్టీ వదిలిపెట్టదన్నారు. కొమ్మూరి అవినీతి అక్రమాలను సమర్థించే తమ స్వార్థం కోసం పూటకో పార్టీ మారి అధికార కాంగ్రెస్ పార్టీ లో చేరి మా అంత గొప్పోళ్ళు లేరని విర్రవీగుతూ అర్థం లేని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు.పోరాటాల పురిటి గడ్డ అయిన ఈ ప్రాంత ప్రజలు మిమ్ములను వెలివేసే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య కార్యకర్తలు గొర్రె శ్రీనివాస్, దర్శనం రమేష్, ఎర్రబోస్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా సీఎంఆర్ఎఫ్ ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. పట్టణలోని 31 వార్డుకు చెందిన శెనజ్ సుల్తానా, భర్త మొయిజుద్దీన్‌కు, రూ.60,000 వేలు చెక్కును కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిది కానీ, ఎల్ఓసీలు కానీ తమ దృష్టికి తీసుకువస్తే, వెంటనే జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండ సురేఖ దృష్టికి తీసుకెళ్లి, వెంటనే వారికి ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందేలా చూస్తామన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు అనారోగ్యం భారిన పడి లక్షలాది రూపాయల ఆర్థిక భారంతో కొట్టుమిట్టడకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పెద్ద మొత్తంలో వెసులుబాటు దొరుకుతుందన్నారు. ఆపద సమయాల్లో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఇమామ్ అత్తు, 31 వార్డ్ ఇంచార్జి పయ్యావుల సందీప్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి కలిమోద్దీన్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోపికృష్ణ, పట్టణ మహిళ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోషి, మంద పాండు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు వాహబ్, జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు అజ్మత్, మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయస్, కొంగ సాంబమూర్తి, కొత్త మహిపాల్ రెడ్డి, రసాత్, జనార్ధన్ రెడ్డి, రాజు,పాల్గొన్నారు.

ఎనిమిది నెలల్లో హుస్నాబాద్‌కు రూ. 900 కోట్లు

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ నియోజకవర్గానికి మంత్రి పొన్నం ప్రభాకర్ 8 నెలల కాలంలో దాదాపు రూ.900 కోట్లకు పైగా నిధులు తీసుకొచ్చారని, అభివృద్ధి చూసి ఓర్వలేకుని మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మంత్రిపై ఆరోపణలు చేస్తున్నారని హుస్నాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు విమర్శించారు. ఆదివారం హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందనే భయంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు భయం పట్టుకుందన్నారు. అసెంబ్లీలో హుస్నాబాద్ గళం వినిపిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ అనునిత్యం హుస్నాబాద్ అభివృద్ధియే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. జాబ్ మేళా ద్వారా 5 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించామన్నారు. మాజీ ఎమ్మెల్యే ఓడితల సతీష్ కుమార్ ఈ నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కంది తిరుపతిరెడ్డి. హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ లు వల్లపు రాజు, కోమటి స్వర్ణలత బూరుగు కృష్ణస్వామి, బీక్య నాయక్ ,పోతుగంటి బాలయ్య, గాజుల చంద్రయ్య ,పంపర సంపత్ ,ముప్పిడి రాజ రెడ్డి , గట్టు రాములు, భూక్య రమేష్ నాయక్.రమేష్ పాల్గొన్నారు.



రుణమాఫీపై గొప్పలు చెబుతున్న కాంగ్రెస్

- రుణమాఫీ కాని రైతులతో బీఆర్ఎస్ నాయకుల సెల్ఫీ వీడియోలు



నవతెలంగాణ-మిరుదొడ్డి

రుణమాఫీపై గొప్పలు చెప్పే కాంగ్రెస్ నాయకులకు దిమ్మతిరిగే విధంగా బీఆర్ఎస్ నాయకులు వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. దుబ్బాక నియోజకవర్గంలోని మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో సెల్ఫీ ఫర్ రుణమాఫీ పేరుతో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు రైతులతో సెల్ఫీ వీడియోలు తీసి సీఎంఓ కార్యాలయానికి తెలియజేసేలా సోషల్ మీడియాలో ప్రచారాలు మొదలుపెట్టారు. సెల్ఫీ ఫర్ రుణమాఫీ అంటూ రైతులతో నేరుగా వీడియోలు తీస్తూ ఇలా సీఎంఓ కార్యాలయానికి తెలియజేసేలా బీఆర్ఎస్ నాయకులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ అయ్యిందంటూ కాంగ్రెస్ నాయకులు చెబుతుంటే, చిన్నచిన్న గ్రామాల్లో సైతం పదుల సంఖ్యలో రుణమాఫీ కాలేదని తెలియజేశారు. రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులు ప్రతిపక్ష నాయకులు తీస్తున్న సెల్ఫీ వీడియోలో తమ గోడును కాంగ్రెస్ ప్రభుత్వానికి విన్నవిస్తూ సెల్ఫీ ఫర్ రుణమాఫీ కార్యక్రమంతో నిరసన వ్యక్తం చేశారు. రైతులను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేసే ఉద్దేశం బీఆర్ఎస్ పార్టీది కాదని, అర్హులైన రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేయాలనేదే తమ డిమాండ్ అన్నారు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి ప్రతి గ్రామం నుంచి రుణమాఫీ కానీ రైతుల నుంచి సెల్ఫీ వీడియోలు సేకరించి సీఎంకు చేరేలా చేస్తున్నారు. రైతులను ఆసరా చేసుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు హామీలను సీఎం రేవంత్ రెడ్డి తుంగలో తొక్కి ఆంక్షలతో రుణమాఫీ ఎగవేతకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మిర్దొడ్డి వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, తుమ్మల బాలరాజు, సుకురి లింగం, జోగ్గారి బాల నరసింహులు, వల్లాల సత్యనారాయణ, శ్రీనివాస్, తోట అంజిరెడ్డి, దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పైపైకి ఎగబాకుతున్న పచ్చదనం

- గ్రామ గ్రామాన ప్రకృతి వనాలు



నవ తెలంగాణ-గజ్వేల్

పైపైకి ఎగబాకుతున్న పచ్చదనంతో సిద్దిపేట జిల్లా ఆకుపచ్చగా మారింది. గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల ప్రాంతంలో ప్రత్యేకంగా మొక్కలు నాటడంతో పాటు గత ప్రభుత్వంలో కేసీఆర్, హరీశ్‌రావు, అప్పటి కలెక్టర్ల కృషితో ఆటవి అభివృద్ధితో పాటు పట్టణాల్లో మూడంచెల విధానంగా మొక్కలు నాటి ఆకుపచ్చగా మార్చారు. హరితహారం కార్యక్రమం ఎంతో దోహద పడ్డది. సిద్దిపేట జిల్లాలో పల్లె ప్రకృతి వనాలతో ప్రతిపల్లె ఆకుపచ్చగా మారింది. అందుకనుగుణంగా సాయంత్రం పూట పల్లె ప్రకృతి వనాల్లో పండగల సందర్భంగా సేద తీరుతున్నారు. అటవీ శాఖలో ఏడేళ్ల క్రితం వినూత్న కార్యక్రమాలు కొనసాగాయి. ప్రత్యేకించి మాజీ సీఎం కేసీఆర్ ప్రాతినిథ్యం వహించిన గజ్వేల్ ప్రాంతం ఈ కార్యక్రమాలకు వేదికైంది. గజ్వేల్ అటవీశాఖ రేంజి పరిధిలోగల 7,386 హెక్టార్లలో అడవులు విస్తరించి ఉన్నాయి. గతంలో ములుగు మండలం నర్సంపల్లి, వర్గల్ మండలం సింగాయపల్లి, గజ్వేల్ మండలం కోమటిబండ, రంగంపేట ఆటవీ ప్రాంతాల్లో 2287 హెక్టార్లలో సహజ అడవుల పునరుత్పత్తి(యాడెడ్ నేచరల్ రీ-జనరేషన్), కృత్రిమ అడవుల పునరు త్పత్తి (ఏఆర్) పథకాల ద్వారా అడవుల్లో పెద్ద ఎత్తున మొక్కలను పెంచి మంచి ఫలితాలను తీసుకువచ్చారు. 22 ఏప్రిల్ 2018న ఈ కార్యక్రమాలను రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు ప్రత్యక్షంగా పరిశీ లించి తమ జిల్లాల్లో అమలు చేసే విధంగా చొరవ చూపాలని ప్రభుత్వ ఆదేశాల చేసిన నేపథ్యంలో కలెక్ట ర్లంతా ఇక్కడ పర్యటించిన సంగతి తెలిసిందే. సింగాయపల్లి అడవిలో ఖాళీ ప్రదేశాలు కనిపించడం చూసి ఇక్కడ కూడా మొక్కలు నాటి అడవి సాంద్రత పెంచాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. అడవి మధ్య భాగంలో ఖాళీగా ఉన్న 5 హెక్టార్ల భూమిని ఎంపిక చేసి అడవి సాంద్రతను పెంచారు. సాధారణ పద్ధతిలో అయితే 50 హెక్టర్లలో నాటే 50వేల మొక్క లను నాటుతారు. కానీ 50వేల మొక్కలను 5 హెక్టా ర్లలోనే నాటడమే 'మియావాకీ' విధానం ప్రత్యేకత. ఇకపోతే గజ్వేల్ మండలం కోమటిబండలోని మిషన్ భగీరథ హెడ్ వర్క్స్ వద్ద గుట్ట చుట్టూ నాలుగేళ్లల్లో 2.5కిలోమీటర్ల ప్రాంతంలో కృత్రిమ అడవుల పునరుత్పత్తి (ఏఆర్) పథకం ద్వారా కొత్త అడవిని సృష్టించారు. పచ్చ దనం విధ్వంసమైన ఈ ప్రాంతంలో నెమళ్లు, ఇతర వన్యప్రాణులు రోడ్ల పైకి వచ్చి వందల సంఖ్యలో మృత్యువాత పడ్డాయి. ఈ పరిస్థితిని మార్చడానికి 2015-16 నుంచి 2019-20వరకు 702 హెక్టార్లలో కోటి మొక్కలను నాటి కొత్త అడవిని సృష్టించారు. దీనివల్ల ప్రస్తుతం ఈ అడవుల్లో చాలా కాలంగా కనిపించకుండాపోయిన కొండ గొర్రెలు, తోడేళ్లు, హైనాలే కాకుండా కుందెళ్లు, నెమళ్లు, కోతలు ఇలా ఒకటేమిటీ అన్ని రకాల వన్యప్రాణులు విరివిగా తిరుగుతున్నాయి. ఈ కార్యక్రమాలన్నీ స్వల్పకాలంలో మంచి ఫలితాలనిచ్చాయి.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్ : విద్యార్థి దశలో మరపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకునే పూర్వ విద్యార్థుల ఆపూర్వ సమ్మేళనం ఎన్నటికీ మరువలేనిదని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. గజ్వేల్ మండలం అహ్మదిపూర్ గ్రామంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఆదివారం2001-2002 సంవత్సరం లో పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆపూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనంతో 23 సంవత్సరాల తరువాత నాటి వారంతా ఒక చోట చేరి కలుసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి కబుర్లు చెప్పుకుంటూ,వారి క్షేమ సంగతులు పంచుకున్నారు.ఆట పాటలు డాన్స్ లతో సందడి చేశారు. ఉపాధ్యాయులు యాదగిరి, బషిరొద్దిన్, విగ్నేశ్వర రావు, వెంకట్ రెడ్డి, కనకయ్య, పరమేశ్వర రావు, శంకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సుగుణకర్, చంద్రశేఖర్ రెడ్డి,తదితరులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. నాటి ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సత్కరించి మెమోంటోలను అందజేసి వారి ఆశీస్సులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భావాని లింగం, మాదాస్ శ్రీనివాస్, బాల్ రాజ్ గౌడ్, భూపతి, హరికృష్ణ, కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్, గౌడ్, కిషన్, కొండల్ రెడ్డి, బిక్షపతి, నాగ స్వామి, రాజేష్, నరసింహులు, స్వామి, శివకుమార్, కుమార్, కృష్ణ, కొండల్ రెడ్డి, సంపత్, సంతోష్, వెంకట చారి, రమేష్, లక్ష్మి, స్వాతి, స్వప్న, గీత, జ్యోతి, అరుణ, శారద, స్వప్న, రజిత, శ్యామల, సులోచన, బాలమని, భాగ్యలక్ష్మితదితరులు పాల్గొన్నారు

నిరాధారమైన ఆరోపణలు మానుకో



నవతెలంగాణ-అక్కన్నపేట

నిరాధారమైన ఆరోపణలు మానుకోవాలని, మంత్రి చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇష్టం వచ్చినట్టు మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతున్నారని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జంగపల్లి అన్నాడు. ఆదివారం కనిపెట్ట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హుస్నాబాద్ మాజీ శాసన సభ్యులు సతీష్ బాబు నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మంత్రి చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. హుస్నాబాద్‌లో ఉనికి కోల్పోతున్నామన్న బాధ భరించలేక మాట్లాడటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చింతల మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవ రెడ్డి, కట్కూరు సింగల్విండో వైస్ చైర్మన్ ముకుంద రెడ్డి, బంధారం శ్రీనివాస్, పత్తిపాక త్రిమూర్తి, చొక్కం గణేష్, గుగులోతు రాజు నాయక్, మ్యాక రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బంధారం రాజయ్య, వల్లపు పర్శరాములు, కరోంటోతూ రవి, మోహన్ నాయక్, ఎండీ ఫారిద్, కొమ్ముక రాజయ్య, గంగారపు అనిల్, తదితరులు పాల్గొన్నారు

కరాటే ఆత్మస్తైర్యాన్ని నింపుతుంది



నవతెలంగాణ-గజ్వేల్

పట్టణంలో జిల్లా కరాటే ఇండియా అసోసియేషన్ సమావేశం ఆదివారం నిర్వహించారు. జిల్లా స్థాయి ఈ సమావేశానికి వివిధ కరాటే స్టైల్స్ చీఫ్ మాస్టారు పాల్గొన్నారు. జిల్లా సెక్రెటరీ నరేష్ మాట్లాడుతూ జిల్లా స్థాయి సమావేశానికి పాల్గొన్న వివిధ కరాటే మాస్టర్లకు కృతజ్ఞతలు చెప్పారు. కరాటే మానవునికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆత్మ స్థైర్యాన్ని నింపుతున్న నేటి ప్రస్తుత కాలంలో మహిళపై అనేక వివిధ దాడులు జరుగుతున్నాయి. ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని మండలాలకు మండల ఇన్చార్జి నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెస్డర్ ఆంజనేయులు, భాగ్యరాజు, శ్రీనివాస్, బి.నరేష్, సుధాకర్, రమేష్ నాయక్, భిక్షపతి, సుమన్, ఫయాజ్, నరేందర్, నవీన్, అతిక్, నవీన్, వంశీ, శివ, తదితరులు పాల్గొన్నారు.

నర్సారెడ్డితోనే రైతు సంక్షేమం

- మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో రైతు సంక్షేమం అభివృద్ధి మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నర్సారెడ్డితోనే సాధ్యమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో కిరాణా వర్తక వాణిజ్య అసోసియేషన్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో మార్కెట్ పరంగా రైతులకు వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. అన్ని సామాజిక వర్గాల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తుండగా గజ్వేల్ లో నర్సారెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని సామాజిక వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. కిరాణా వర్తక సంఘం సభ్యులకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారు పేర్కొన్నారు. అసోసియేన్‌కు వచ్చే ఇబ్బందులను తమ దృష్టికి తీసుకువస్తే నర్సారెడ్డి దృష్టికి తాను తీసుకపోతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య డైరెక్టర్లు హరినాథ్, మహంకాళి శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్‌కు ఘనంగా సన్మానించారు. కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ధి బిక్షపతి, మెట్టు రాములు, మరియాల శ్రీనివాస్, వైకుంఠం, శ్రీహరి, రాము, ప్రసాద్, తోపాటు కాంగ్రెస్ పార్టీ జగదేవ్పూర్ మండలం అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కర్ణాకర్, అజ్గర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు ఎస్‌జిఎఫ్ అండర్ 19 కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లాలో ప్రభుత్వ, ప్రవేట్ కళాశాలలో చదువుతున్న బాల బాలికలకు స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 19 విభాగంలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు, విద్యార్థులు అందరూ పాల్గొనాలని డీ ఐఈఓ రవీందర్ రెడ్డి కోరారు. అండర్ 19 బాలుర పోటీలు ఈనెల 23 నుంచి 25 వరకు, బాలికలకు 26 నుంచి 28 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలు ప్రభుత్వ బాలుర కళాశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మంతెన సమ్మయ్య, పాల్గొన్నారు.

హరీశ్ రావును కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-నంగునూరు

హైదరాబాద్‌లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుని ఆదివారం బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. జేపీ తండా మాజీ సర్పంచ్ భూక్య బిక్షపతి నాయక్, బీఆర్ఎస్వీ నంగునూరు మండల అధ్యక్షులు గోవిందారం రవి, నారాజుపల్లి మాజీ సర్పంచ్ పాకాల కల్పన బాబు, నారాయణరావు,పేట మండలం బీఆర్ఎస్వీ అధ్యక్షులు ఆకుల సతీష్, బీఆర్ఎస్వీ నంగునూరు మండల ఉపాధ్యక్షులు అప్పాల శేఖర్ యాదవ్,పెంబర్తి అనిల్ యాదవ్, ఏలా బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లన్న గుండెపోటుతో మృతి చెందడం బాధాకరం



నవతెలంగాణ-తొగుట

మండల బీఆర్ఎస్ కన్వీనర్‌గా విలువైన సేవలు అందించిన ఉద్యమ నాయకుడు పన్యాల ఎల్లారెడ్డి అని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి కొనియాడారు. ఆదివారం పెద్ద మసాన్ పల్లి గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళు అర్పించారు. ఆయన అకాల మరణంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన అకాల మరణంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో నాయకులు కంది రాంరెడ్డి, చిలువేరి మల్లారెడ్డి, దోమల కొమురయ్య, వేల్పుల స్వామి, లక్ష్మారెడ్డి, అరుణ్ కుమార్, బోయిని శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీటీసీ



నవతెలంగాణ-తొగుట

వడ్డే లింగం మరణించడం చాలా బాధాకరమని మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు అన్నారు. ఆదివారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన వడ్డే లింగం గత కొన్ని రోజులుగా అనా రోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీటీసీ మృతుని కుటుంబానికి పరామర్శించి రూ. 2500 ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా గ్రామానికి వాటర్ మెన్ గా పని చేశారని గుర్తు చేశారు. లింగం అకస్మాతగా మరణించడం ఆ కుటుంబానికి తీరని లోటన్నారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఆయన వెంట వడ్డే నాగరాజు, జంగపల్లి స్వామి, అల్వాల నరేష్, వడ్డే ఆనందం తదితరులు పాల్గొన్నారు.

లింగయ్య కుటుంబానికి అండగా ఉంటాం



నవతెలంగాణ-తొగుట

వెంకట్రావుపేట వాటర్ మెన్‌గా, పాఠశాలలో వంట మనిషిగా పనిచేసిన వడ్డె (నల్లాల)లింగయ్య ఆకస్మిక మరణం తీరని లోటని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం లింగయ్య పార్థీవ దేహానికి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సీనియర్ నాయకులు సుతారి రాములుతో కలిసి వారి కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్థిక సహాయం అధించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో నాయకులు డబ్బికారి పెంటోజీ, బండారు స్వామి గౌడ్, పాత్కుల బాలేష్, సుతారి రాంబాబు తదితరులు ఉన్నారు.

నీతి నిజాయితీకి మారుపేరైన మల్లారెడ్డిని విమర్శించడం సరికాదు

- కొమ్మూరిపై సొంత పార్టీ కార్యకర్తలే అసమ్మతి సెగలు
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి



నవతెలంగాణ-కొమురవెల్లి

నీతి నిజాయితీకి మారుపేరైన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డిని విమర్శించడం సరికాదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. ఆదివారం కొమురవెల్లి పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, అత్తిని శారద, దాసరి ప్రశాంత్ లతో కలిసి మాట్లాడుతూ కొమ్మూరి ప్రతాప్ రెడ్డిపై సొంత పార్టీ కార్యకర్తలే అసమ్మతి సెగలు వెళ్లగక్కుతున్నారని పార్టీ కార్యకర్తలను కాపాడుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. కాంగ్రెస్ పార్టీలో సొంత నాయకులే కొమ్మూరి వైఖరి నచ్చక దూరమవుతున్నారని డిసిసి పదవిని అడ్డుపెట్టుకుని అక్రమాలకు పాల్పడుతున్న కొమ్మూరికి కొందరు వత్తాసు పలుకుతున్నరన్నారు. నీతిగా నిజాయితీగా ప్రజా సేవ చేస్తున్న మల్లారెడ్డిని విమర్శించడం అంటే ఆకాశం మీద ఉమ్మి వేసినట్టేనన్నారు. మల్లారెడ్డి ప్రతాపరెడ్డి పై నేరుగా ఆరోపణలు చేసినా ఆయన స్పందించకపోవడంతో అతని తప్పులు ఒప్పుకున్నట్టేనన్నారు. దేవాదుల కాలువపైన బిల్డింగ్ నిర్మాణం చేసింది, భూదాన్ భూములను ఆయన కబ్జా చేసింది, సబ్ రిజిస్టర్‌ను బెదిరించి రిజిస్ట్రేషన్ చేసుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. కొమురవెల్లిలో మల్లన్న ఆలయ భూములు అన్యాక్రాంతం అవుతుంటే వారితో చేతులు కలపడం ఏ మేరకు సమంజసమన్నారు ఈ సమావేశంలో మండల నాయకులు దాసరి చక్రపాణి, ఆరుట్ల రవీందర్, సార్ల యాదయ్య, బాలస్వామి, కర్రోళ్ల ఎల్లయ్య నీల బిక్షపతి, తాడూరి భరత్, మంజుల తదితరులు పాల్గొన్నారు

హరీష్ రావు మీద విమర్శలు చేస్తే సహించేది లేదు

- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



నవతెలంగాణ-తొగుట

గతంలో దశాబ్దాల కాలం పాలించిన కాంగ్రెస్, టీడీపీల పాలనలో సిద్దిపేట జిల్లాకు ఒక్క ఎకరాకైనా నీళ్ల ఇచ్చారా అని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ప్రశ్నించారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా ఉమ్మడి రాష్ట్రాన్నీ పాలించిన కాంగ్రెస్, టీడీపీ పార్టీలు తెలంగాణ నీళ్ల ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం సాధించుకొని సాగు, తాగు నీటిని అందించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. తమ హయాంలో నిర్మించిన మల్లన్న సాగర్‌లో 21టీఎంసిల నీళ్ల చేరుకున్న సందర్భంలో శుభ మా అని గోదావరి జలాలకు పూజలు చేయడానికి మాజీ మంత్రి హరీష్ రావు వస్తే అడ్డుకోవడానికి ప్రయత్నించడమే కాక విమర్శించడమేమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో సిద్దిపేట జిల్లాకు ఒక్క ఎకరానికైనా సాగునీరు ఇచ్చారా అని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలివేరి మల్లారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, నాయకులు సుతారి రమేష్, కొమ్ము శరత్, మండల యూత్ అధ్యక్షుడు మాదాసు అరుణ్ కుమార్, మంగ నరసింహులు, నందారం నరేందర్ గౌడ్, నంట పరమేశ్వర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, సిల్వేరు శ్రీనివాస్ గౌడ్, బండారు స్వామి గౌడ్, కొంగరి మహేష్, అబిద్ హుస్సేన్, పిట్ల వెంకటేశం, సుతారి రాములు, కల్లెపు నరేష్, సుతారి రాంబాబు, పాల్గొన్నారు.

కెనాల్ కాల్వ దారిని ఆక్రమించిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు

- రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి
- బిఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణ శివారులోని మహమ్మదాపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డు పక్కన ఉన్న కెనాల్ కాలువ దారిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించి ప్లాట్లు ఏర్పాటు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని బిఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆరోపించారు. ఆదివారం హుస్నాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో వ్యవసాయ నీటి కాలువ కొరకు 10 సంవత్సరాల క్రితం భూసేకరణ చేసి మహమ్మద్ పూర్, మడద గ్రామాలకు వెళ్లే దారి వైపు నీటి కాలువాలు ఉండేవని తెలిపారు. కానీ కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు అట్టి కెనాల్‌ను ఇరిగేషన్ శాఖ అనుమతులు లేకుండానే మట్టితో నింపి అక్రమ వెంచంకు దారితీసి ప్లాట్లు చేస్తున్నారన్నారు. ఇంత జరుగుతున్నా పురపాలక శాఖ అధికారులు, నీటి పారుదలశాఖ అధికారులు మౌనంగా ఉండటమేమిటని ప్రశ్నించారు. వెంటనే కాల్వకు అడ్డం పోసిన మట్టిని పైపులను తొలగించాలని, ఇష్ట రాజ్యాంగ పాతిన హద్దురాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రాజు తదితరులు పాల్గొన్నారు

మంత్రి పొన్నంపై బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలు సరికాదు

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్క అనిల్ గౌడ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలు సరి కాదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్క అనిల్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం మండలంలోని పొట్లపల్లి గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హుస్నా బాద్ నియోజకవర్గంలో ప్రజలు బడుగు బలహీన వర్గాల నాయకుడిగా ఆశీర్వదించి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను గెలిపించారన్నారు. మొట్టమొదటిసారి మంత్రి పదవి హుస్నాబాద్ కు రావడం ఈ ప్రాంత ప్రజలు గర్వంగా భావిస్తున్నా రన్నారు. ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి నిరంత రం కృషి చేస్తూ వందల కోట్ల రూపాయలు నిధులు తీసుకువస్తున్న మంత్రిపై విమర్శలు చేయడం బీఆర్ఎస్ నాయకుల అవేకా నికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్, గంపల శ్రీనివాస్, పిల్లి తిరుపతి, గిరిజన నాయకులు లౌడియా బిఖ్య నాయక్ పాల్గొన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయానికి పేరు మార్పు వద్దు



నవ తెలంగాణ-గజ్వేల్

తెలుగు విశ్వవిద్యాలయానికి ఉన్న పొట్టి శ్రీరాములు పేరును తొలగించవద్దని గజ్వేల్ కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ధి బిక్షపతి అన్నారు. ఆదివారం గజ్వేల్ కిరాణా అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం మహాసభ యువజన విభాగం అధ్యక్షుడు రావికంటి చంద్ర శేఖర్‌తో కలిసి మాట్లాడారు. తెలుగు విశ్వవిద్యాలయానికి ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును మార్చవద్దన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలు, భారత దేశం మెచ్చిన నాయకుడు పొట్టి శ్రీరాములు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహంకాళి శ్రీనివాస్, సముద్రాల హరినాథ్, ఉప్పల శ్రీనివాస్, కిరాణా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మెట్ రాములు, మర్యాల శ్రీనివాస్, కాపర్తి వైకుంఠం,శ్రీహరి,రాము,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులు గాలి మాటలు మానుకోవాలి

- డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



నవ తెలంగాణ-గజ్వేల్

గురుకుల విద్యపై బిఆర్ఎస్ నాయకులు గాలి మాటలు మాట్లాడొద్దని, ప్రతి విద్యార్థిపై ప్రభుత్వం రూ లక్ష ఖర్చు చేస్తున్నట్లు డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ మైనారిటీ గురుకుల పాఠశాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్‌తో కలిసి సందర్శించి ఆయన మీడియాతో మాట్లాడారు. ముఖ్యంగా గురుకుల విద్యాలయాలు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన, పోషక విలువలతో కూడిన భోజనం పెడుతున్నట్లు తెలిపారు. ముంపు గ్రామాల్లో వారిని నమ్మించి గొంతు కోసిన బిఆర్ఎస్ పార్టీ నేతలను నిర్వాసితులు నిలదీస్తున్నట్లు తెలిపారు. కాగా ఎల్లంపల్లి నుండి మల్లన్న సాగర్ కు నీటి తరలింపు జరుగుతుండగా, ప్రజలు, రైతులను తప్పుదోవ పట్టించే విధంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో జగదేవపూర్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహారెడ్డి, వహీద్, యాదయ్య కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు నాయకులు సమీర్, అజ్గర్, వర్గల్ మోహన్, జగదేవ్ పూర్ కరుణాకర్, ప్రవీణ్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

మిధునమ్మ చెరువును నింపాలని కొమ్మూరికి వినతి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం వీరన్నపేట గ్రామంలో ఉన్న మిధునమ్మ చెరువును తపస్ పల్లి రిజర్వాయర్ ద్వారా నీటిని నింపాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం మండల కేంద్రంలోని డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి నివాసంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చెరువులోకి నీరు చేరేందుకు ఎలాంటి వాగులు, వరద కాలువలు లేవని, తపాస్ పల్లి రిజర్వాయర్ ఒక్కటే మార్గమని, అందుకోసం రిజర్వాయర్ ద్వారా చెరువులో నీటిని నింపాలని కోరారు. కొమ్మూరి స్పందించి దేవాదుల డిఈకి ఫోన్ ద్వారా మాట్లాడి తపాస్ పల్లి రిజర్వాయర్ నీటినితో చెరువు నింపి రైతులకు మేలు చేయాలని చెప్పారని, డిఇ సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం, తాజా మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి, గ్రామ శాఖ అధ్యక్షులు సూర్న శ్రీకాంత్, ఉపాధ్యక్షులు పొన్నెబోయిన కరుణాకర్, కీసరి నర్సింలు, కొండాపురం మధు, కలీం పాషా, ప్రవీణ్ రెడ్డి, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు పెద్దింటి రాకేష్ తదితరులు ఉన్నారు.

డాక్టరేట్లు పొందిన వారికి ఆత్మీయ సన్మానం



నవ తెలంగాణ-గజ్వేల్

మున్నూరుకాపు సంక్షేమ సంఘం-గజ్వేల్, ప్రజ్ఞాపూర్ ము న్సిపాలిటీ ఆధ్వర్యంలో ఇటీవల సేవా రంగంలో విశిష్ట సేవలందించి గౌరవ డాక్టరేట్ పొందిన కానిస్టేబుల్ చిందం సుభాష్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లో పీహెచ్డీ సాధించి డాక్టరేట్ పొందిన గంగాల నరేష్‌లకు ఆత్మీయ సన్మానం గావించారు. కార్యక్రమంలో అధ్యక్షులు చందా నర్సింలు మాట్లాడుతూ మీరిద్దరూ వివిధ రంగాలలో డాక్టరేట్లు సాధించి మీతో పాటు మీ కుటుంబానికి, తద్వారా సంఘానికి కూడా పేరు, ప్రఖ్యాతలు తీసుకువచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మున్నూరు కాపు సంఘం నాయకులు డాక్టర్ ఆకుల నరేష్ బాబు, బండ్ల స్వామి, గంగిశెట్టి నర్సింలు, మున్సిపల్ కో-ఆప్షన్ గంగిశెట్టి రాజు , కౌన్సిలర్‌లు అల్వాల బాలేష్, గంగిశెట్టి రవి మామిడి శ్రీధర్,నక్కిర్త గోపాల్ , గంగిశెట్టి శ్రీనివాస్, మామిడి కృష్ణ, నాయిని కృష్ణమూర్తి, పొరెడ్డి మల్లేశం, తూము గోపి, నాయిని సందీప్, నాయిని సురేష్, అయిల మహేందర్, శేఖర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలను ప్రజలు నమ్మవద్దు

- ఎస్సై షేక్ మహబూబ్



నవతెలంగాణ-మద్దూరు

మూఢనమ్మకాలను ప్రజలు నమ్మి మోసపోవద్దని, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. పండుగలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై షేక్ మహబూబ్ అన్నారు. మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో శనివారం రాత్రి సిద్దిపేట కమిషనరేట్ పోలీస్ కళాబృందం చేత కనువిప్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు సైబర్ నేరాల పట్ల, రోడ్డు ప్రమాదాల పట్ల, యువత గంజాయికి బానిస కావద్దని, మూఢనమ్మకాల పట్ల, ప్రజలకు ఆటపాటలతో అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ గ్రామాలలో మూఢనమ్మకాలను నమ్మి ప్రజలు మోసపోతున్నారని, అలాంటి ఏవీ నమ్మవద్దని ఆయన కోరారు, యువత గంజాయికి బానిసలు అవుతున్నారని.యువత చెడిపోవడంలో తల్లిదండ్రుల పాత్ర పరోక్షంగా ఉంటుందని. పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలను వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనించాలని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలు నిబంధనలు పాటించాలని అయన కోరారు. శాంతియుత వాతావరణం లో గ్రామాలలో పండుగలు జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మద్దూరు ఏఎస్ఐ జిల్లా జగదీష్, పోలీస్ కళాబృందం బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారధి బృందం సభ్యులు శ్యాంసుందర్, కనకయ్య హరిప్రసాద్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

- గురువులకు ఘనంగా సత్కారం.



నవ తెలంగాణ-రాయపోల్

రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1977, 1978, 1979 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం ఘనంగా నిర్వహించారు. వాట్సాప్ వేదికగా గత కొంత కాలం నుండి మిత్రులంతా ఒకరినొకరు పలకరించుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహించుకున్నారు. అప్పట్లో వారికి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడిపారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని మధుర జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ సందడి చేశారు. చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం మృతి చెందిన గురువులు, స్నేహితులకు నివాళులు అర్పిస్తూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో గురువులు నర్సింహారెడ్డి, కొండల్‌రెడ్డి, మృత్యుంజయశర్మ, లింగారెడ్డి, వైకుంఠం, మల్లారెడ్డి, ప్రస్తుత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, పూర్వ విద్యార్థులు మామిడి బాల్ రెడ్డి, సిద్ధిరాంరెడ్డి,రాజేశం, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి లడ్డు పవిత్రతను దెబ్బదీస్తున్నారు

నవ తెలంగాణ- గజ్వేల్



ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి పాత్రుడైన తిరుపతిలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో లడ్డు విషయంపై రాజకీయాలు చేయడం అత్యంత బాధాకరమైన విషయమని సేవా రత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు.. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి దేవస్థానంలో దర్శనం కాకపోయినా ప్రసాదం చూస్తే దేవున్ని చూసినట్టేనని మురిసిపోయే వాళ్ళమన్నారు. ఇకనైనా ఉన్నత అధికారులు కళ్లు తెరవాలన్నారు. పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ లడ్డు పవిత్రతను దెబ్బతీస్తున్నారన్నారు. ఇకనైనా మేల్కొని దేవాలయంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రామకోటి ప్రతినిధులు చిగుర్లపల్లి వెంకటేశం, ముడిపడిగ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.